ఎలక్షన్ వార్ 2023
08 పేజీలు
అనుదినం... జనస్వరం
ఖమ్మం- భద్రాద్రి కొత్తగూడెం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 07 నవంబర్ 2023
www.navatelangana.com


గిరిజన పోరాట యోధుడు

ధర్మా ఇక లేరు

అనారోగ్యంతో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మృతి

- కుటుంబానికి పలువురి సంతాపం

నవతెలంగాణ-కొత్తగూడెం



గిరిజన పోరాట యోధుడు, ఆ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గుగులోత్ ధర్మా (69) ఆదివారం అర్ధ రాత్రి అనారోగ్యంతో హైద్రాబాద్ ఆసుపత్రిలో అకాల మరణం చెందారు. ధర్మా భౌతికాయాన్ని కుటుంబ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయన నివాసానికి సోమవారం తీసుకు వచ్చారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో గల ఆయన ఇంటికి సీపీఐ(ఎం) జిల్లా, రాష్ట్ర నాయకులు చేరుకుని సంతాపం తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య నివాళి

ధర్మ అకాల మృతి పట్ల సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కట్టు బడి ఉన్నాడని చెప్పారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటన్నారు. తొలుత ఇల్లందు నియోజకవర్గంలో, వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధిలో, పార్టీ పటిష్టమైన నిర్మాణానికి కృషి చేశారన్నారు. మంచి కమ్యూనిస్టుగా చివరి వరకు కొనసాగిన చరిత్ర కలిగిన వ్యక్తి అని నివాళి మిగతా 3లో...



నిరంతరం ప్రజల కోసం
పనిచేసే వ్యక్తికి ఓటేయండి

- ఖమ్మం నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్‌ను గెలిపించండి
- ఖమ్మం అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, జిల్లా కార్యదర్శి నున్నా

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

నిరంతరం ప్రజల కోసం, కార్మికుల కోసం పనిచేసే ఖమ్మం అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్‌ని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఖమ్మంమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రీ టౌన్ ప్రాంతంలోని స్థానిక వ్యవసాయమార్కెట్, గాంధీచౌక్, ఎఫ్‌సిఐలో ఉన్న కార్మికుల దగ్గరికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ సీపీఐ(ఎం) అంటే నిరంతరం ప్రజల కోసం, కష్టజీవుల కోసం పనిచేసే పార్టీ అని, అందుకనే కార్మికులందరూ యర్రా శ్రీకాంత్‌కి ఓటు వేసి మిగతా 3లో...

విలేఖరి నుంచి...
ఎమ్మెల్యే అభ్యర్థి వరకు

- నాలుగో దఫా అసెంబ్లీ బరిలో కూనంనేని
- కాంగ్రెస్ మద్దతుతో 8న నామినేషన్

నవతెలంగాణ-పాల్వంచ



ఎట్టకేలకు అనేక మార్లు చర్చలు అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీపీఐతో పొత్తు పెట్టుకుంది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆ పార్టీకి కేటాయించింది. ఆ పార్టీ నుంచి సీపీఐ జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న సాంబశివరావు పోటీ చేయనున్నారు. ఈ నేపద్యంలో సాంబశివరావు జీవన యానంలో అనేక మజిలీలు చోటుచేసుకున్నాయి. నాలుగో దఫా అసెంబ్లీ బరిలో నిలువనున్న ఆయన పత్రిక ఉప సంపాదకుడిగా, విలేకరిగా జీవనం ప్రారంభించిన ఆయన రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. పత్రిక రంగాన్ని వదిలి విభిన్న మార్గాన్ని ఎంచుకున్నప్పటికీ తనదైన శైలిలో పురోగమిస్తూ ఉన్నారు. సీపీఐ సాదరణ సభ్యుడు నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి హెూదాకు చేరుకున్నారు. 1979లో సంవత్సరంలో విశాలాంధ్ర దినపత్రికకు ఉపసంపాదకుడిగా హైదరాబాదులో పనిచేశారు. 1980లో అదే పత్రిక తరపున కొత్తగూడెం విలేకరిగా వచ్చిన కూనంనేని 1981లో ఆ వృత్తిని వదిలి సీపీఐలో ప్రవేశించారు. కొత్తగూడెం సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఆరేళ్లపాటు పనిచేసిన ఆయన 1987లో ప్రత్యక్ష రాజకీయాల ద్వారా కొత్తగూడెం మండల ప్రజాపరిషత్ ప్రధమ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పార్టీ పదవుల్లో భాగంగా 1991లో కొత్తగూడెం మిగతా 6లో...

వరదల బిల్లుల చెల్లింపులో జాప్యం

- ఏడాది గడిచిపోయినా అందని డబ్బులు
- మండల బాధితులకు చెల్లించాల్సింది సుమారు రూ.20 లక్షలు
- ఉన్నతాధికారులు స్పందించాలంటున్న బాధితులు

నవతెలంగాణ-అశ్వాపురం

గోదావరి వరదల బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. గత ఏడాది 2022లో పెద్ద ఎత్తున గోదావరి వరదలు సంభవించి మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలను ముంచేశాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతోపాటు జిల్లా ఉన్నతాధికారులు ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడి ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించి మెరుగైన సేవలందించారు. ఈ తరుణంలో ఆర్థికంగా అధికారులు వారి పరపతిని ఉపయోగించి మండలంలోని వివిధ రకాల వ్యాపారుల వద్ద అప్పులు చేసి ముంపు బాధితులకు అన్నప్రాణయాలు సమకూర్చారు. అదేవిధంగా ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు మండలంలోని ముంపు ప్రాంతాలైన పాములపల్లి, కుమ్మరిగూడెం, అమ్మగారు పల్లి, అమేర్ధ, చింతిర్యాల, ఆనందపురం, నెల్లిపాక వంటి ప్రాంతాల్లో పడవ కార్మికులను నియమించి వారికి దినసరి వేతనంతో పాటు పడవలను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకొని వరదలు తగ్గేంతవరకు వారితో సహాయక చర్యలను చేపట్టించింది. కిరాణా, కూరగాయల షాపుల్లో పెద్ద ఎత్తున ఖాతాలు పెట్టి



రైతులతో మాట్లాడుతున్న తమిళిసై (ఫైల్)

సరుకులను పునరావాస కేంద్రాలకు సమకూర్చారు స్థానిక రెవెన్యూ అధికారులు. అయితే వీరందరూ అధికారుల ముఖ పరిచయంతో పెద్ద ఎత్తున అప్పులు పెట్టి సకాలంలో బిల్లులు రాక తిప్పలు పడుతున్నారు.

బాధితులు ఏమంటున్నారంటే..

విపత్తుల సమయంలో యుద్ధ ప్రాతిపదికిన చేపట్టాల్సిన పనులకు ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు వస్తాయని బాధితులు అంటున్నారు. అయితే అటువంటి అప్పుడు తాము పనులు చేసి నిత్యవసరాలు, కూరగాయలతో పాటు ఇతరత్రాలు అందజేసి ఏడాదిన్నర కాలం పాటు ఎందుకు ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోపం ఎక్కడ జరిగిందని తమకు ఇవ్వాల్సిన కష్టార్జితాన్ని ఇవ్వకుండా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని బాధితులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వరదల సమయంలో తాము మానవతా దక్పథంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో అధికారులు చెప్పిన దానికే తలొగ్గి పనులు చేయడంతో పాటు పెద్ద ఎత్తున ఆర్థిక వ్యాయానికోర్చి అప్పులు మిగతా 6లో...

సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్లకు
అగ్రనాయకుల రాక

- 8న సత్తుపల్లి, 9న పాలేరు, ఖమ్మం, 10న మధిర, వైరా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ సీపీఐ(ఎం) అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారు 8, 9, 10 తేదీల్లో నామినేషన్లు వేస్తున్నారని, ఈ సందర్భంగా వేలాది మందితో ప్రదర్శన, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, వీటికి పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. నవంబర్ 8న సత్తుపల్లి నియోజకవర్గానికి మాచర్ల భారతి, 9న పాలేరు నియోజకవర్గానికి తమ్మినేని వీరభద్రం, ఖమ్మం నియోజకవర్గానికి యర్రా శ్రీకాంత్, 10న మధిర నియోజకవర్గానికి పాలడుగు భాస్కర్, వైరా నియోజకవర్గానికి భుక్యా వీరభద్రం నామినేషన్ వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఎస్.వీరయ్య, చుక్క రాములు, సిఐటియు జాతీయ నాయకులు ఎం.సాయిబాబులు హాజరవుతున్నారని, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నవతెలంగాణ
ఖమ్మం
02
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ ఆదేశం

నవతెలంగాణ-ముదిగొండ

గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వి.హరికిషన్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలో వల్లాపురం, కమలాపురం పంచాయతీలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో పలు వీధులలో పర్యటించి వీధులతో పాటు, ఇండ్ల పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభ దశలో డెంగ్యూ, మలేరియా కేసులు నమోదైన వివరాలను పంచాయతీ సెక్రెటరీలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్మూలించి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. పంచాయతీలలో ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డిపిఓ ఇ హరికిషన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.పుల్లారావు, ఎంపీఓ పి.సూర్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీలు సిద్ధంశెట్టి రామకృష్ణ, మిక్కిలినేని రజిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లి వెంకటేష్ మృతి పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జియావుద్దీన్

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు పల్లి వెంకటేశు అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని పార్టీ జిల్లా నాయకులు జియావుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి వశపంగు వీరన్న, హస్నాబాద్ సిపిఎం శాఖ కార్యదర్శి పల్లె రమేష్, బింగి రమేష్, తంగేళ్ల రమేష్ , ఇంద్ర సెన్, మోటపోతుల శ్రీను, పల్లి నాగేశ్వరరావు, పల్లి రమేష్, అన్న బత్తుల సత్తిబాబు, మాజీసర్పంచ్ పల్లి శ్రీను, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పురం మల్లయ్య తదితరులు ఉన్నారు.



జగ్గయ్య కుటుంబానికి నున్నా పరామర్శ

నవతెలంగాణ-వేంసూరు

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఎం సీనియర్ నాయకులు కొత్త జగ్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి, నాయకులు మద్దినేని రమేష్‌లు లింగపాలెంలో పరామర్శించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో నిబద్ధతతో సిద్ధాంతాలకు కట్టుబడి తుది శ్వాస విడిచే వరకు పార్టీకి అండగా ఉన్నారని, కొత్త జగ్గయ్య ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి అరవపల్లి జగన్ మోహన్‌రావు, జగ్గయ్య సోదరుడు కొత్త సత్యనారాయణ, ఎర్ర వెంకటేశ్వరరావు ఉన్నారు.

కామంచికల్ సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం

నవతెలంగాణ-రఘునాథపాలెం



కామంచికల్ గ్రామపంచాయతీలో సోమవారం సిపిఎం గ్రామ శాఖ సమావేశం గండు లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ పొన్నెకంటి సంగయ్య మాట్లాడుతూ.. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి అనంతనేని వీరయ్య, పార్టీ నాయకులు, చెరుకూరి మురళీకృష్ణ, హనుమంతు, శేషగిరి, కొమ్మినేని నాగేశ్వరరావు, చెరుకూరి వెంకట నరసయ్య, నువ్వుల కృష్ణయ్య, తూము చలమయ్య అనంతనేని రామానుజయ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- ఎర్రుపాలెం



ఈనెల 5వ తారీఖున కల్లూరు ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయిలో సబ్ జూనియర్ కోకో పోటీలలో విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభద్రదేవి తెలిపారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సిహెచ్ దుర్గ భవాని, ఎన్ తేజశ్రీ పోటీలకు ఎంపికయ్యా రు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 15,16,17, వ తేదీలలో మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భం గా ఎంపికైన వి ద్యార్థులను పాఠశాల భవన నిర్మాత దాత వేమిరెడ్డి వెంకటరెడ్డి, జెడ్పిటిసి సేలం కవిత, గ్రామ పంచాయతీ సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

మళ్లీ అధికారం మాదే : ఎంపీ నామ

నవతెలంగాణ-కొణిజర్ల



తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని సోమవారం రాజ్యతండా నుంచి ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరై నున్నా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.అత్యధిక మెజారిటీతో మదన్‌లాల్ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సురేష్ క్రేన్ సహకరంతో గజమాల మదన్ లాల్ మెడలో వేసారు. మహిళలు పూలు జల్లుతో కోలాటాలతో ఎంపీ నామా నాగేశ్వరరావు మదన్ లాల్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం అమ్మపాలెం తనికెళ్ళ బోడియతండా తుమ్మలపల్లి అన్నవరం రామనర్సయ్యనగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వై చిరంజీవి, ఏలూరి శ్రీనివాస్ రావు, జడ్పీటీసీ పోట్ల కవిత, కిలారు కిరణ్, మాధవరావు జడ మల్లేష్, చల్లా మోహన్‌రావు, బోడపోతుల బాబు, బ్రహ్మం, సర్పంచ్ చిలూకూరి నాగేంద్రమ్మ, పాముల వెంకటేశ్వర్లు, నరసింహరావు, జీడయ్య, పొట్లపల్లి హుస్సేన్, పొట్ల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

9న ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం



తెలంగాణ నూర్బాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఈనెల 9న జరగబోయే ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలు ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ హౌసింగ్ సొసైటీ ఆపరేటింగ్ చైర్మన్ మాజీ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ఆవిష్కరించారు . దూదేకుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాష, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ సోంద్, ఖమ్మం జిల్లా నగర అధ్యక్షుడు షేక్ రసూల్, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ సకీనాబీ, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రహీం, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ రహీం పాష పాల్గొన్నారు.

ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపండి

10న జరిగే సీపీఐ(ఎం) నామినేషన్‌కు భారీగా తరలిరావాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

నవతెలంగాణ-చింతకాని



ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని నాగిలిగొండ, ప్రొద్దుటూరు, పాతర్లపాడు గ్రామాల్లో నిర్వహించిన సీపీఐ(ఎం) కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ(ఎం) అభ్యర్థి గుర్తు కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఎన్నికల బరిలో కలిసివచ్చే లౌకిక వాద శక్తులతో కలిసి పనిచేస్తామన్నారు బిజెపి మతోన్మాద పార్టీని తరిమికొట్టడమే ఎర్రజెండా లక్ష్యమని తెలిపారు. అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఈనెల 10వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు చెప్పారు. నామినేషన్ ర్యాలీ సభకు మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్ర శక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, మద్దిన్ని బసవయ్య, పులియజ్ఞ నారాయణ, కాటబత్తిన వీరబాబు, పంగా గోపయ్య, శాఖ కార్యదర్శి కే.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు నియోజకవర్గానికి నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని గూడురుపాడు ఎంపీటీసీ సభ్యురాలు అల్లిక వెంకటరమణి, కస్నాతండా గ్రామానికి చెందిన అజ్మీర కిషన్, కూసుమంచి మండలం కోక్యాతండాకి చెందిన శోభన్ బాబు, తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకి చెందిన రాజేందర్ ఇస్లావత్ నామినేషన్లు దాఖలు చేశారు. పాలేరు నియోజకవర్గానికి ఇప్పటి వరకు మొత్తం 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు అయ్యాయి. అందులో కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీలతో పాటుగా ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.



పాలడుగు భాస్కర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- అన్ని కార్మిక సంఘాలు పూర్తి మద్దతు ఇవ్వాలి

- సీఐటీయూ మధిర నియోజకవర్గ కన్వీనర్ నరసింహారావు

నవతెలంగాణ-మధిర

మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారని, మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని కార్మిక సంఘాలు మద్దతు తెలిపి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ మధిర నియోజకవర్గం కన్వీనర్ శీలం నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం మధిరలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక రంగాల సమస్యలే ప్రధాన జెండాగా పోరాటాలు నిర్వహించిన సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కి కార్మికులందరూ అండదండలు అందించాలని, కార్మికుల పక్షాన అనేక పోరాటాల నిర్వహించిన అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ ఆర్టీసీ, ఇలా అన్ని రకాల కార్మికుల సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహించిన సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధిర నియోజకవర్గంలోని కార్మికులందరూ ఓటు వేసి సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలడుగు భాస్కర్ కార్మిక వర్గ పక్షపాతిగా, అంతేకాకుండా వ్యవసాయ రంగ, ఉద్యోగ, కూలీల, ఇలా అన్ని రంగాల తరపున అనేక ఉద్యమాలను నిర్వహించి పేద ప్రజల పట్ల అండగా ఉన్నారు. అట్లాంటి వ్యక్తి మధిర నియోజకవర్గానికి పోటీ చేయుచున్న సందర్భంగా ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును సుత్తి కోడలి నక్షత్రం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈ సమావేశంలో మధిర పట్టణ మండల కార్యదర్శిలు పడకంటి మురళి వడ్రన్పు మధు, దోర్నాల విజయ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సానుభూతిపరుడు పుల్లయ్య మృతి

నవతెలంగాణ-కొణిజర్ల

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరుడు చింతపల్లి పుల్లయ్య ఆనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పుల్లయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు చింతపల్లి ప్రసాద్, హరిచంద్, జట్ల రవి, కావూరి సత్యం, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పోరాట యోధుడు ధర్మా ఇక లేరు



(మొదటి పేజీ తరువాయి..)

అర్పించారు. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య నివాళి : ధర్మ అకాల మృతి పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో, వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధిలో, పార్టీ పటిష్టమైన నిర్మాణాన్ని చేపట్టడానికి గుగులోత్ ధర్మ కృషి చాలా ఉన్నతమైనదన్నారు. పార్టీ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం నిస్వార్ధంగా పనిచేసి మంచి కమ్యూనిస్టుగా చివరి వరకు కొనసాగిన చరిత్ర కలిగిన వ్యక్తి గుగులోత్ ధర్మ అని అన్నారు. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్యే వనమా సంతాపం : ధర్మ మృతికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపం తెలిపారు. ధర్మ పార్థివ దేహాన్ని వనమా సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వనమా వెంట చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీబీజీకేస్ నాయకులు ఎండి రజాక్, సత్యనారాయణ (సంపు), పెయింటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సిబ్బంది నివాళి : జిల్లా గిరిజన సంఘం కార్యదర్శి గుగులోత్ ధర్మాకు నవతెలంగాణ సిబ్బంది నివాళి అర్పించారు. సోమవారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోగల ధర్మా నివాసంలో భౌతికాయాన్ని నవతెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్‌డి.జావీద్ సందర్శించారు. పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నవతెలంగాణ సిబ్బంది నందిపాటి రమేష్, డి.వెంకటేశ్వరరావు(డివి) తదితరులు ఉన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం నివాళి : ధర్మ మృతికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలియ చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు తెలిపారు. ధర్మ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటిస్తోందని చెప్పారు. కోయగూడెం గిరిజన భూ నిర్వాసితుల తరుపు పోరాటాలు నిర్వహించారని నివాళి అర్పించారు.

సీపీఐ నివాళి : ధర్మ అకాల మరణం పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం తెలిపారు. ధర్మ భౌతిక కాయని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాష తదితరులు ఉన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఖమ్మం జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఎంబి.నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, దొడ్డా లక్ష్మీనారాయణ, భూక్యా రమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జునుమాల నగేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరి కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, రాజకీయ ప్రముఖులు కోనేరు (చిన్ని) సత్యనారాయణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు, డి.వెంకటేశ్వరరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఎస్ లక్ష్మీ, పార్టీ మండల కార్యదర్శులు వీర్ల రమేష్, చిరంజీవి నాయుడు, ఎంఏ.నబీ, కొండబోయిన వెంకటేశ్వర్లు, యూ.నాగేశ్వరరావు, యాసా నరేష్, మండల నాయకులు జిల్లా నాయకులు చందర్ రావు, మధు, యూటిఎఫ్, ఐద్వా, ఇతర ప్రజాసంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తికి...

(మొదటి పేజీ తరువాయి..)

గెలిపించాలని ఆయన కోరారు. కార్మికుల పక్షాన ఏ సమస్య వచ్చినా యర్రా శ్రీకాంత్ ముందుండి సమస్య పరిష్కారం అయ్యేదాకా కృషి చేశారని, అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి చెందాలన్నా ప్రతి కార్మికుడికి న్యాయం జరగాలన్నా ప్రతి కార్మికుడికి విద్యా వైద్యం ఇల్లు పనికి తగ్గ వేతనం కావాలన్నా అది సీపీఐ(ఎం)తోనే సాధ్యమన్నారు. యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకి కార్మికులకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా మీ దగ్గరికి వస్తానని, సమస్య పరిష్కారం అయ్యేదాకా కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 9న ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయంలో తాను నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు సుందర భవనం దగ్గర నామినేషన్ సభ ఉంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, తుమ్మ విష్ణువర్ధన్, నందిపాటి మనోహర్, 35వ డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు వేజినేపల్లి శ్రీనివాస్ రావు, తుషాకుల లింగయ్య, ఎస్కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, శీలం వీరబాబు, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, కమిటీ సభ్యులు బజ్జూరి రమణారెడ్డి, పోతురాజు, జార్జి సోమవరపు సుధీర్, పగడాల మోహన్‌రావు, ఎస్కే బాబు, ఎస్కే కాసిం, జి.పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ప్రాజెక్ట్ వర్కులు ఎంతో దోహదపడతాయి



నవతెలంగాణ-ఖమ్మం

విద్యార్థుల అభివృద్ధికి ప్రాజెక్ట్ వర్కులు ఎంతో దోహదపడతాయని శ్రీ వెంకట మురళీ ఐఏఎస్ అన్నారు. ఖమ్మం శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియడ్ పాఠశాల, మమత రోడ్ సిబిఎస్ఈ బ్రాంచ్ ఎస్ బ్యాచ్ విభాగంలో చదువుతున్న మాస్టర్ సాయి లోకేష్, ప్రోగ్రాంలో భాగంగా దసరా సెలవుల ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి శ్రీ వెంకట మురళీకి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులు విద్యార్థుల్లో మానసిక అభ్యున్నతికి ఎంతో ఉపయోగపడతాయని అభివర్ణించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ శ్రీధర్ మాట్లాడుతూ సివిల్ సర్వెంట్‌గా, ఐఏఎస్ లేదా ఐపీఎస్ అవ్వాలనే విద్యార్థుల కలను శ్రీ చైతన్య ఎస్ బ్యాచ్ ద్వారా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎమ్ చేతన్, ఆర్ఐ జయప్రకాష్, ప్రిన్సిపాల్స్ శర్మ, రాజ్ కుమార్ జోషి, ప్రిన్సిపాల్స్ కృష్ణారెడ్డి, సురేష్, కోఆర్డినేటర్ కృష్ణ రావు, ఎస్ బ్యాచ్ ఇన్‌ఛార్జి డిన్స్ లక్ష్మి నరసింహ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.No.1299/2023

Between:
1.Eturi Anathapadmanabham S/o. Late E.Ramachandraiah
2.Eeturi Madhu Priya D/o.E.Anathapadmanabham W/o. Gamadi Suresh
3.Eeturi Jayasri D/o.E.Anathapadmanabham W/o.B. Lakshmi Kanth
4.Eeturi Sairam Prasad S/o.E.Anathapadmanabham
All are R/o. H.No.5-1-120,Kaviraj Nagar, Khammam City and Dist. ....Plaintiffs

AND

1.Eeturi @ Khandrika Sowjanya D/o.E.Anathapadm anabham W/o. Ajaymanikanta Sharma R/o.Vallabh Nagar,Pimpri, Pune Dist,MH.
2. To whom so ever it may concern .....Defendants

నోటీసు

పై దావా నందు వాదులు మరియు ప్రతివాది నెం.1 ఈటూరి అనురాధ గారి భర్త, కుమార్తెలు మరియు కుమారుడు అయి ఉన్నారు. వీరు తమను ఈటూరి అనురాధ గారి వారసులుగా ప్రకటించమని కోర్టువారిని కోరియున్నారు. ఇట్టి విషయంలో ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తేది:20.11.2023న ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరములను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారి నుండి ఉత్తర్వులు పొందబడును.

(కోర్టువారి అనుమతితో)
KARI CHARAN M.B.A,LL.B
Advocate,Khammam.
Cell:8106998900.

ఖమ్మం
తేది:06.11.2023.

CHANGE OF NAME

I, SYED ABDUL NAFEES S/o SYED ABDUL KHADER R/o H.No. 7-6-4, Shukravaripeta, Cheruvu Bazar, Khammam 507001 TS have changed my name from SYED ABDUL NAFEES to **SYED NAFEEZ** and henceforth I shall be called as **SYED NAFEEZ** for all purposes.

(TH_T.M.RAO)

CHANGE OF NAME

I, MASRATHUNNISA W/o SYED NAFEEZ R/o H.No. 7-6-4, Shukravaripeta, Cheruvu Bazar, Khammam 507001 TS have changed my name from MASRATHUNNISA to **SYED MASRATH** and henceforth I shall be called as **SYED MASRATH** for all purposes.

(TH_T.M.RAO)

గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఖమ్మం వారి న్యాయస్థానం నందు
ఓ.యస్.నెం.224/2013

బిట్వీన్:
బోజెడ్ల అమిత్ .....వాది

మరియు

బోజెడ్ల ప్రసాదరావు మరియు ఇతరులు .....ప్రతివాదులు

నోటీసు

ప్రతివాదులు:
1. బోజెడ్ల ప్రసాదరావు తండ్రి: లేట్ సత్యనారాయణ,వయస్సు:58 సం॥లు, వృత్తి: ఉద్యోగి, నివాసం:11-10-727/3,బురహాన్ పురం,ఖమ్మం.
2.పిల్లలమర్రి రమాదేవి భర్త: రాజయ్య,70 సం॥లు,గృహిణి,నివాసం:1-46,రామన్నపేట గ్రామం,ఖమ్మం (రూ) మం,ఖమ్మం జిల్లా.

పైన తెలుపబడిన వాది పై దావాను మీ మీద మరియు ఇతరులు మీద దాఖలు చేసియున్నారు. అట్టి దావాలో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక తిప్పి పంపుచున్నారు. పైన తెలుపబడిన దావా ది.08.11.2023 ఉదయం 10.30 గం॥లకు మీ హాజరు నిమిత్తం వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గాని మీచే సూచనల పొందిన న్యాయవాది ద్వారా కాని హాజరై మీ జవాబు దాఖలు చేయగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వులతో)
ఇరుకులపాటి వెంకటేశ్వర్లు
అడ్వకేట్,ఖమ్మం.
సెల్:9849124473.

ఖమ్మం
తేది:06.11.2023.

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.No.1288/2023

Between:
1.Eturi Anathapadmanabham S/o. Late E.Ramachandraiah Age:65 years,Occ: Agriculture R/o.H.No.5-1-120,Kaviraj Nagar, Khammam City and Dist. .....Plaintiff

AND

1.Eturi @ Suravajjuala Seetharajya Lakshmi D/o. Late E. Ramachandraiah W/o. Late Anatha Kumar, Age:75 years,Occ: House Hold, R/o.H.No.9-9-117,Brahamana Bazar,Khammam City and Dist.
2. To whom so ever it may concern .....Defendants

నోటీసు

పై దావా నందు వాది మరియు ప్రతివాది నెం.1 ఈటూరి రామచంద్రయ్య మరియు ఈటూరి సూర్యలక్ష్మీ గార్ల కుమారుడు, కుమార్తె అయి ఉన్నారు. వీరు తమను ఈటూరి రామచంద్రయ్య మరియు ఈటూరి సూర్యలక్ష్మీ గార్ల వారసులుగా ప్రకటించమని కోర్టువారిని కోరియున్నారు. ఇట్టి విషయంలో ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తేది:21.11.2023న ఉదయం 10.30 లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి మీ అభ్యంతరములను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమున కోర్టువారి నుండి ఉత్తర్వులు పొందబడును.

(కోర్టువారి అనుమతితో)
KARI CHARAN M.B.A,LL.B
Advocate,Khammam.
Cell:8106998900.

ఖమ్మం
తేది:06.11.2023.

IN THE COURT OF THE SPECIAL EXCISE COURT AT: KHAMMAM
O.S. NO: 1286/2023

Between:
Surabhi Mallikarjun & Otners .....*Plaintiff*

And

Gade Vijaya Lakshmi & Others .....*Respondents*

Notice

పైదావాలో వాదులు మరియు ప్రతివాది నెం.1 కూతురు, కీ॥శే॥ సురభి సర్వయ్య గారి మరియు సురభి పద్మావతి గారి వారసులు అయి ఉన్నారు. ఎవరికైన అభ్యంతరాములు ఉన్నయెడల పై కోర్టులో ది: **21-11-2023**న స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని **హాజరు అయ్యి అభ్యంతరములు తెలుపగలరు.** లేని పక్షములో మీ పరోక్షమున కోర్టు వారు ఉత్తర్వుల పొందబడును.

K. రామలక్ష్మి
K. వెణుగోపాలరావు
సెల్: 9959125606

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.No.1293/2023

Between:
1.Mulagandla Sree Lakshmi W/o. Late Ramesh
2. Mulagandla Priyanka D/o.Late Ramesh
Borth are Presently R/o. H.No.15-11-258, Road No.2, V.D.Os Colony, Khanapuram Haveli, Khammam City and Dist. .....Plaintiffs

AND

1.Mulagandla Rathnabai W/o. M.Venkateshwar Rao, Age:75 years, Occ: Household R/o.H.No.6-1-258,Road No.2,V.D.Os Colony, Khanapuram Haveli, Khammam City and Dist.
2. To whom so ever it may concern .....Defendants

నోటీసు

పై దావా యందు వాదులు మరియు ప్రతివాది నెం.1 మూలగండ్ల రమేష్ గారికి భార్య, కుమార్తె మరియు తల్లి గారై ఉన్నారు. తామె రమేష్ గారి వారసులమని ప్రకటించవలసినదిగా కోర్టువారిని కోరియున్నారు. ఇట్టి విషయంలో ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తేది:01.12.2023న ఉ.10.30 ని॥లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరములను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమున కోర్టువారి నుండి ఉత్తర్వులు పొందబడును.

(కోర్టువారి అనుమతితో)
KARI CHARAN M.B.A,LL.B
Advocate,Khammam.
Cell:8106998900.

ఖమ్మం
తేది:06.11.2023.

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT: KHAMMAM
O.S. NO: 1284/2023

Between:
Kothuru Rangamma And Otners .....*Plaintiff*

And

gannavarapu Padmavathi and anothers .....*Defendants*

Notice

పైన దావాలో వాదులు మరియు ప్రతివాది నెం.1 కూతురు కీ॥శే॥ కొత్తూరు సత్యనారాయణ గారికి వారసులు అయి ఉన్నారు. ఎవరికైన అభ్యంతరాములు ఉన్నయెడల పై కోర్టులో ది: **21-11-2023**న స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు **తెలుపగలరు.** లేని పక్షములో మీ పరోక్షమున కోర్టు వారు ఉత్తర్వుల పొందబడును.

ఇట్లు
K. రామలక్ష్మి
B. పవన్ కుమార్
సెల్: 9959125606

ఇన్ ది కోర్ట్ అఫ్ ది స్పెషల్ అసిస్టెంట్ ఏజెంటు టు ది గవర్నమెంట్ సబ్-డివిజినల్ మెజిస్ట్రేట్)మోబైల్ కోర్టు) AT: భద్రాచలం
O.S. NO: 351/2023

Between:
T.పూర్ణచంద్ర & one another .....వాదులు

మరియు

To whom so ever it may be concern .....ప్రతివాదులు

నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైదావా లో వాదులు, మరణించిన తమ కుటుంబ సభ్యురాలు శ్రీమతి గీతారమణి భర్త: పూర్ణచంద్ర అనువారి Class-I Legal Heirs గా ప్రకటించమని కోరుతూ భద్రాచలం మోబైల్ కోర్టులో దావా వేసియున్నారు. అట్టిదావా ది: **23/11/2023** న వాయిదా ఉన్నది. ఇట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో వారు ప్రత్యక్షంగా కానీ, తమ వకీలు గారి ద్వారా కానీ పై కోర్టు నందు పై తేదీన ఉ॥గం॥ 10:30 ని॥లకు హాజరై తమ అభ్యంతరాలు తెలపగలరు. లేనియెడల పై కేసు వాదులు కొరిన ప్రకారం పరిష్కరించబడునని తెలియజేయనైనది.

//కోర్టు వారి ఉత్తర్వులతో//

తేది: 07-11-2023
స్థలము: భద్రాచలం

ధన్నాన శ్రీనివాసరావు
B.Com.,LLB
అడ్వకేట్, భద్రాచలం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: ఖమ్మం
ఓ యస్ నెం.1232/2023

బిట్వీన్:
1.గుగులోత్ చంప్లి
2. భూక్య బుజ్జి
3. కొర్ర భద్ర
4. భూక్య సునిత
5. భూక్య విజయ .....వాదులు

మరియు

1. గుగులోత్ ఉపేందర్
2. ఎవరికి సంబంధించితే వారికి ....ప్రతివాదులు

నోటీసు

డి 2) ఎవరికి సంబంధించితే వారికి

పైన తెలిపిన వాదులు నెం.1 గారికి భర్త, వాది నెం. 2 నుండి 5 వరకు మరియు ప్రతి వాది నెం.1 కి తండ్రి గా కీ॥శే॥ గుగులోత్ దేవుజ గారు అయి ఉన్నారు. కీ॥శే॥ గుగులోత్ దేవుజ గారు మరణించినారు. వారికి వాదులు మరియు ప్రతివాది నెం.1 తప్ప ఇతర రక్త సంబంధికులు ఎవ్వరూలేరు కావున వాదులను మరియు ప్రతివాది నెం.1 కీ॥శే॥ గుగులోత్ దేవుజ గారికి చట్టబద్దమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టువారి ముందు డిక్లరేషన్ దావా వేసినారు. ఇట్టి దావా వాయిదా ది. **13-11-2023** న ఉ॥ గం॥ **10:30** ని॥లకు **ఉన్నది.** ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ముందు ది. 13.11.2023న ఉ॥ గం॥ 10.30 హాజరుకాగలరు. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి పైన తెలిపిన దావా నిర్ణయించబడును.

//కోర్టువారి అనుమతితో//

నార్లపాటి అరుణ్ కుమార్
గోరింట్ల శాంతారావు
న్యాయవాదులు, ఖమ్మం.
సెల్ నెం: 8099002137

నవతెలంగాణ

వామపక్ష అభ్యర్థులను గెలిపించండి

• బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ఓడించండి
• సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్ పిలుపు

నవతెలంగాణ-అశ్వారావుపేట



లౌకిక తత్వం బతకాలన్నా, భారత రాజ్యాంగాన్ని కాపాడలన్న ప్రజా ధనం ప్రైవేట్, కార్పోరేట్ శక్తుల పరం కాకుండా ఉండాలన్నా పార్లమెంట్, అసెంబ్లీలో వామపక్షాల బలం పెరగడంతోనే సాధ్యమవుతుంది అని, అందుకోసం సీపీఐ(ఎం), సిపిఐ అభ్యర్ధులు పోటీలో ఉన్న చోట మతోన్మాద, ప్రైవేటీకరణ, బూర్జువా పార్టీలు అయిన బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్ధులను ఓడించి వామపక్ష అభ్యర్ధులకు గెలిపించాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ మండల కమిటీ ఆద్వర్యం లో సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో మండల కార్యదర్శి చిరంజీవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ(ఎం) ఒంటరి పోటీకి ఇండియా కూటమిలోని కాంగ్రెస్ బాధ్యత వహించాలన్నారు. మా పార్టీ శాసన సభల్లో మా ప్రాతినిధ్యం పెంచడం ద్వారా ప్రజల తరుపున పోరాడటం, బీజేపిని ఓడించడం మే లక్ష్యం అని తెలిపారు. సిపిఐ పోటీ చేసే స్థానాల్లో సహకరిస్తామన్నారు. తెలంగాణలో బీజేపి తన ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేయడానికి పన్నాగం పన్నుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని, అంబాని కంపెనీలకు వనరులను దారాదత్తం చేస్తుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ(ఎం) ఏడు స్థానాల్లో పోటీ చేస్తుందని, ఈ నెల 8 న భద్రాచలంలో, 9న అశ్వారావుపేట, పాలేరు, ఖమ్మం, సత్తుపల్లిలో నామినేషన్ వేస్తున్నామని తెలిపారు. అశ్వారావుపేట అభ్యర్థి పిట్టల అర్జున్‌ను వందలాది ప్రజా సంఘాలు బలపరుస్తున్నాయి అని, వామపక్ష అభ్యర్ధులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజక వర్గం కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య, ఎమ్మెల్యే అభ్యర్ధి పిట్టల అర్జున్, మండల కమిటీ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు, సి.హెచ్ సీతారామయ్య లు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలో కమలాపురం, పమ్మి గ్రామాలలో సిపిఐ(ఎం) కార్యకర్తలు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈనెల10న మధిరలో సిపిఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ ర్యాలీ, సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, మరికంటి వెంకన్న, కమలాపురం, పమ్మి గ్రామశాఖ కార్యదర్శులు కె కుటుంబరావు, చావా శ్రీనివాసరావు, నాయకులు నకరికంటి నరసింహారావు, రాయబారపు రాములు, కొండమీది రఘుపతి,రాయబారపు నాగేశ్వరరావు, రాయబారపు ఉపేందర్, చిలుకూరి ఉపేందర్ పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ -కూసుమంచి



ఈనెల 9న సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థిగా తమ్మినేని వీరభద్రం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు, వాపక్ష భావజాల అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు, భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఆయా గ్రామశాఖల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మానతరావు, మూడు గన్యా నాయక్, నాయకన్ గూడెం కన్వీనర్ కర్ణ బాబు, సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, రేలా ఇంద్రారెడ్డి, కృష్ణయ్య, వేణు, అంజయ్య, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-కల్లూరు

సత్తుపల్లి నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థిగా మాచర్ల భారతి బుధవారం నామినేషన్ వేయనున్నారని, ఆ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం రాత్రి ఎర్రబోయినపల్లి గ్రామంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో నాయకులు దోమతొట్టి పుల్లయ్య, తిగుళ్ళ బాబు, బీవెల్లి పుల్లయ్య,బాబు, మోహన్‌రావు, క్రిష్ణమూర్తి, రవీంద్ర, నరసింహారావు, శీలం స్వామి, తాళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు సత్తుపల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థి

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి శాసనసభ స్థానానికి సీపీఐ(ఎం) తరపున మాచర్ల భారతి బుధవారం నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అదేరోజు ఉదయం 11గంటలకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘాల నాయకులతో సత్తుపల్లిలో సభ జరుగుతుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సభ అనంతరం సత్తుపల్లి పట్టణంలో మోటారుసైకిలు ర్యాలీతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని భారతి నామినేషన్ వేస్తారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు, మల్లూరు చంద్రశేఖర్, కొలికపోగు సర్వేశ్వరరావు తెలిపారు.

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా గత ప్రభుత్వాలదే

ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు
విలేఖరుల సమావేశంలో ఏఐసీసీ
ప్రతినిధి అనిల్

నవతెలంగాణ- ఖమ్మం



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివద్ధి అంతా గత ప్రభుత్వాలదేనని, తొమ్మిదిన్నర ఏండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆల్ ఇండియా కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్లుగా అధికారంలో ఉండి అభివృద్ధి చేసి ఉంటే నేడు వేలకు వేలు పెట్టి ప్రచారాలు చేసుకునే అవసరం ఉండేది కాదు కదా అని ఎద్దేవా చేశారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, మా ఉప ముఖ్యమంత్రి డి కే శివకుమార్ చెప్పిన విధంగా కర్ణాటక వచ్చి అభివృద్ధి ఏంటో చూడాలని తెలిపారు. కాంగ్రెస్ అంటే ఒక్క కుటుంబానికో, ఒక్క సామాజిక వర్గానికో సంబంధించిన పార్టీ కాదన్నారు. అన్ని కులాల, మతాల సమ్మేళనంతో కూడిన పార్టీ అని అన్నారు. కర్ణాటక ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని, తెలంగాణ లో కూడా అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైయస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడులు చేసిన అభివృద్ధికి రంగులు అద్ది అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మనోహర్ నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సండ్ర విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



బీఆర్ఎస్ పార్టీ కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ సోమవారం రాత్రి పట్నంలోని షాపుషాపుకూ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఓటు అడుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హొటల్లో బజ్జీలు వేయడం...కూరగాయ షాపులో కూరగాయలు అమ్మటం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపురామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, కాటేపల్లి రంజిని, సిహెచ్ కిరణ్, పిడకంటి రామకృష్ణ, ఎమ్‌డి ఇస్మాయిల్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు...

సరిహద్దు రాష్ట్రాల అధికారులు సహకారం అందించాలి

• సరిహద్దుల్లో ఉన్న వేర్‌హౌస్‌లు, గోడౌన్లు, ఫంక్షన్‌హాళ్లలో తనిఖీలు నిర్వహించాలి
• బోర్డర్ చెక్‌పోస్టుల్లో 24గంటల నిరంతర నిఘా
• ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్
• సరిహద్దు జిల్లాలకు పూర్తి సహకారం అందిస్తాం
• ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు
• అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సమీక్ష

నవతెలంగాణ-సత్తుపల్లి



తెలంగాణలో ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు సరిహద్దు జిల్లాల అధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ కోరారు. సోమవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో భద్రాద్రి-కొత్తగూడెం, ఏపీలోని ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో గౌతమ్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈనెల 3న గెజిట్ నోటిఫికేషన్ విడుదలయిందని, నామినేషన్ల ప్రక్రియ 10వ తేదీ వరకు స్వీకరించబడతాయన్నారు. 30న పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రలోభాలను నియంత్రించి ఓటర్లను స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా తమ ఓటుహక్కును వినియోగించుకొనేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఎన్టీఆర్ జిల్లాతో సరిహద్దులు కలిగి ఉన్నాయన్నారు. తెలంగాణలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున సరిహద్దు రాష్ట్రంలో నిల్వలు ఉంచి అక్కడి నుంచి మద్యం, డబ్బును తరలించే అవకాశం ఉందన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని వేర్‌హౌస్‌లు, గోడౌన్లు, ఫంక్షన్‌హాళ్లలో తనిఖీలు చేపట్టి నిల్వలపై చర్యలు చేపట్టాలని కోరారు. సరిహద్దు మండలాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానిత బ్యాంకు లావాదేవీలు, ఒక ఖాతా నుంచి ఒకేరోజు 10కంటే ఎక్కువ ఖాతాలకు యూపీఐ ద్వారా నగదు బదిలీ, బల్క్‌గా నగదు విడుదలపై పర్యవేక్షణ చర్యలు ఉండాలన్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు సీ-విజిల్ యాప్‌పై అవగాహన కలిగించి విస్తృత ప్రచారం ద్వారా చైతన్యం తేవాలన్నారు.

బోర్డర్ చెక్‌పోస్టుల్లో 24గంటల నిరంతర నిఘా : ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్

అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 12 మేజర్ చెక్‌పోస్టుల వద్ద 24గంటల పాటు నిరంతర నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. ఖమ్మం జిల్లాకు 266 కి.మీ నిడివితో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దు ఉందన్నారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందు సరిహద్దు గ్రామాల్లో పాట్రోలింగ్ చేపట్టాలన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు ఏపీలోని ఏలూరు, ఏఎస్ఆర్, జిల్లాతో పాటు ఛత్తీస్‌గఢ్‌లోని సఖుమా జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. మద్యం రవాణాపై గట్టి నిఘా పెట్టామన్నారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల్లో తనిఖీల డేటాను ఎన్నికల కమిషన్ పర్యవేక్షిస్తున్నట్లు దృష్ట్యా ఆయా తనిఖీలను సీరియస్‌గా చేపట్టామన్నారు.

సరిహద్దు జిల్లాలో సహకారానికి అన్ని చర్యలు తీసుకున్నాం : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

సరిహద్దు జిల్లాలో సహకారం అందించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఎస్ఎస్‌టీలు ఏర్పాటు వాటికి తగినంత సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఏరోజుకారోజు సీజింగ్ వివరాలను సమాచారం ఇస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా డీసీపీ అజిత, ఏలూరు జాయింట్ కలెక్టర్ బి లావణ్య, ఖమ్మం అదనపు కలెక్టర్ డి మధుసూదన్, ట్రైనీ కలెక్టర్ మయాంక్‌సింగ్, అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, ఆయా జిల్లా రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, బ్యాంకింగ్, కో-ఆపరేటివ్ అధికారులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో ప్రశ్నించేది కమ్యూనిస్టులే

• భద్రాచలం అభివృద్ధి కోసం కారం పుల్లయ్యను గెలిపించాలి
• సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు- మచ్చా వెంటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుకలు కమ్యూనిస్టులేనని వారి పాదాన్యతను గుర్తించి వారిని చట్ట సభలకు పంపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచలం అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యను అత్యధిక మెజారీటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ములకపాడు గ్రామంలో గల యలమంచి సీతారామయ్య భవన్‌లో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ యువకుడు అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల వారసత్వం పునికి పుచ్చుకుని మన ప్రాంతంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ప్రజా నాయకుడు కారం పుల్లయ్య అన్నారు. కారం పుల్లయ్యను చట్ట సభలకు పంపితే బడుగు, బలహీన వర్గాల గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, విద్య, వైద్య, రహదారుల సౌకర్యం, సాగునీటి అవసరాలు వంటి సమస్యలను చట్ట సభల్లో లేవనెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాడని అన్నారు. ఈ నెల 8 వ తేదీన నామినేషన్ సందర్బంగా తలపెట్టిన భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు వేలాదిగి తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యలమంచి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మండల కమిటీ సభ్యులు బొల్లి సత్యనారాయణ, వాగె ఖాదర్‌బాబు, కాక కృష్ణ, యండి బేగ్, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, కోరం వీరభద్రం, వర్సా చిన్నారావు, సర్పంచ్‌లు పూనెం దుర్గ, తొడం తిరుపతిరావు, మిడియం జయ, మడి రాజేష్, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిద్దాం

• ప్రచారంలో దూసుకెళ్తున్న హరిప్రియ
• గులాబీ మయమైన గ్రామాలు
• హారతిలిస్తు ఘన స్వాగతాలు

నవతెలంగాణ-ఇల్లందు



నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిద్దామని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ కి పోటీ చేస్తున్న హరిప్రియ అన్నారు. మండలంలోని బోయి తండా, మాణిక్యారం, ముత్తారపు కట్ట, మసివాగు, మిట్టపల్లి, రొంపేడు గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు.తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబో పోతున్నామన్నారు. కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల రూపాయలు జీవన భృతి అందిస్తాము. అప్పటికి ఇప్పటికి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించి మరోసారి ఆశీర్వదించి ఈ ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు ,చైర్మన్ మెట్ల కృష్ణ పాల్గొన్నారు.

పట్టుకున్న నగదు ఆధారాలుంటే విడుదల చేస్తాం

• జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా
• రూ.2 కోట్ల 15 లక్షల 62 వేల నగదు విడుదల

నవతెలంగాణ-పాల్వంచ



తనిఖీలలో పట్టుబడిన 109 కేసులకు సంబంధించి రూ.రెండు కోట్ల 45 లక్షల 76 వేలల్లో ..2 కోట్ల 15 లక్షల 62 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల 45 లక్షల 76 వేల రూపాయలు నగదు పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుకున్న నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి, 2 కోట్ల 15 లక్షల 62 వేల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తు తగు చర్యలు తీసుకుంటున్నామని పట్టుకున్న సమయంలో ఇచ్చిన రసీదు, తగిన ఆధారాలతో ఐడిఓసి కార్యాలయంలోని గ్రీవెన్స్ కమిటికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల్లో అక్రమాలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు, డబ్బులు ఆశ చూపడం, మద్యం సరఫరా చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ప్రచారం చేసినా ఫొటోలు, వీడియోలు తీసి ఈ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు అని పేర్కొన్నారు. సి విజిల్, 1050 ఇఅంట్రోల్ రూములకు వచ్చిన ఫిర్యాదులను జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తారని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోతే అధికారులు బాధ్యులవుతారనిపేర్కొన్నారు. ఓటుహక్కు వినియోగంపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లోని ప్రధాన కూడల్లులో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగాలని, పోలింగ్ తక్కువ జరిగిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాత కార్యక్రమాలు ద్వారా విస్తత ప్రచారం చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. షాపింగ్ మాల్స్ వద్ద సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేపించాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు.

మాచినపేటలో సీపీఐ(ఎం) అభ్యర్థి వీరభద్రం పర్యటన

నవతెలంగాణ-జూలూరుపాడు



సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గం అభ్యర్థి భూక్యా వీరభద్రం సోమవారం మాచిన పేట గ్రామంలో పర్యటించారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్ కుమారుడు నాలుగు సంవత్సరాల వయసు కలిగిన బాబు అనారోగ్యానికి గురై చనిపోయాడని తెలిసి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాస నరేష్‌తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో ఈనెల 10న జరుగు నామినేషన్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా నవంబర్ 30న జరుగు ఎన్నికల్లో సీపీఐ(ఎం) గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు లాకావత్ శ్రీనుతో కలిసి పార్టీ మాజీ నాయకుడు లాకావత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లాకవత్ బుజ్జి కలిసి తన నామినేషన్‌కి రావాలని తమ మద్దతు సీపీఐ(ఎం)కి ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు లాకావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురంలో ఈ నెల 13వ తేది జరగనున్న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ స్థలాన్ని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిశీలించారు. సోమవారం సభ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గం పాడు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్య క్షులు బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ

లక్ష్మీపురంలోని సీఎం కేసీఆర్ నిర్వహించనున్న ఆశీర్వాద సభ స్థలాన్ని భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు, సల హాలను చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ రాఘువేంద్ర రావు, పాల్వంచ సిఐ వినయ్ కుమార్, బూర్గం పాడు ఎస్ఐ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యో పాపం ఎడవల్లి

• మరో మారు తప్పని భంగపాటు
• నాడు వనమా నేడు కూనంనేని

నవతెలంగాణ-పాల్వంచ



కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీటు ఖాయమని పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన ఎడవల్లి కృష్ణ మరో మారు భంగపాటుకు గురయ్యారు. రాష్ట్ర దేశ రాజకీయాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వామపక్షాలతో పొత్తు చేసుకోవాలని నిర్ణయంతో కొత్తగూడెం నియోజకవర్గం సీటు సీపీఐకి కేటాయించవలసి వచ్చింది. దీంతో చివరి నిమిషం వరకు కాంగ్రెస్ సీటు తనకేనంటూ గంపెడు ఆశతో ఉన్న ఎడవల్లి కృష్ణ మరోమారు తీవ్ర భంగపాటుకు గురికాక తప్పలేదు. 2014 ఎన్నికల్లో వైసిపి పార్టీ కోసం జగన్మోహన్‌రెడ్డి కున్నలకు చరిష్మాతో పార్టీలో చేరి పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేసి కృషి చేసిన ఆయనకు చివరి నిమిషంలో వైసిపి అధిష్టానం ఎడవెల్లికి షాక్ ఇచ్చింది. ఒక్కరోజులోనే పార్టీలో చేరిన వనమా వెంకటేశ్వరరావుకు ఆనాడు కూడా భంగపడ్డారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సీటు దాదాపు ఖరారు అయిందనుకునే నేపథ్యంలోనే అప్పుడు కూడా వైసిపి పార్టీ నుంచి ఉన్నఫలంగా వనమా వెంకటేశ్వరరావు సీటు కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి నిమిషంలో కాంగ్రెస్ అధిష్టానం నుంచి సీట్లు తగ్గించుకున్నారు. ఆనాడు వనమా వెంకటేశ్వరరావు చేతిలో నేడు పూనమ్నేని సాంబశివరావు చేతిలో యడవెల్లికి తీవ్ర బంగపాటు తప్పలేదు. ఈ పరిణామాలు నేపథ్యంలో ఎడవెల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కట్టుబడి పార్టీలో ఉండి సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తారా లేదా అధిష్టానం అడవిలో కృష్ణకు ఏమైనా హామీ ఇచ్చిందా అనేది తెలియాల్సి ఉంది.

గుగులోత్ ధర్మ మరణం సీపీఐ(ఎం)కి తీరని లోటు

నవతెలంగాణ-జూలూరుపాడు



సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ధర్మ మరణం పార్టీకి తీరని లోటు అని జూలూరుపాడు మండల నాయకులు వి.చందర్‌రావు తెలిపారు సోమవారం ధర్మ మరణ వార్త తెలుసుకొని జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడారు. జూలూరుపాడు మండల మాజీ జెడ్పిటిసిగా, గిరిజన సంఘం ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా పదవులు నిర్వహించారని, ఎమ్మెల్యే, ఎంపీగా కూడా పోటీ చేశారని, ప్రజలతో అనునిత్యం ఉండేవారని ఆయన సేవలను కొనియాడారు. ధర్మ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.

విధుల్లో అలసత్వం వహించవద్దు

• ఎంపీఓ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-పినపాక



విధుల్లో అలసత్వం వహి ంచొద్దని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. పినపాక మండలంలో పలు గ్రామపంచాయతీలలో ఎంపీఓ వెంకటేశ్వరరావు సోమవారం పర్యటి ంచారు. గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. ఉప్పాక గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికకు వెళ్లే రహదారిని పరిశీలించారు. కల్వర్టు వద్ద గతంలో వరద లకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. రహదారిపై నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు. తమ పరిధిలో ఉన్న పనులను నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలలో పర్యటించి తనిఖీలు చేస్తామని, పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

- ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ యాదగిరి

నవతెలంగాణ-ఇల్లందు

దేశంలో ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ యాదగిరి కోరారు. పట్టణంలోని సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగము, ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్స్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపెంటేషన్ (స్వీప్) అధ్వర్యంలో ఓటు నమోదు- ఓటు హక్కు వినియోగంపై అవగాహనా సదస్సు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్ భాను ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యాదగిరి, బయ్యారం తహసీల్దార్, స్వీప్ నోడల్ ఆఫీసర్ ఇమ్మానియేల్ మాట్లాడారు. ఈ సందర్భంగా మునిసిపల్ మేనేజర్ అంకుశావళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, లైబ్రేరియన్ ఖాసిం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



కరాటీలో త్రివేణి విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కరాటలో ప్రతిభను చాటారు. సన్రైస్ స్పోర్ట్స్ అండ్ చారిటబుల్ క్లబ్ పాల్వంచ ఆధ్వర్యంలో జి ఆర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ జూనియర్ కాలేజ్ వేదికగా కరాటే పోటీలు నిర్వహించారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి టి.పవన్ శ్రీకర్ ప్రథమ బహుమతి, ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని బి.ఈశ్విత ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్ వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొన్నారు.

మదన్ లాల్‌ను ఆదరించండి : జడ్పీటీసీ

నవతెలంగాణ-జూలురుపాడు



వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ జడ్పీటీసీ బుక్యా కళావతి ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పేరుపేరునా ప్రతి ఒక్కరిని గుర్తించుకునే బానోత్ మదన్ లాల్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చావా వెంకట్ రామారావు, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు, నాయకులు నాగేశ్వరరావు, సేవా, వెంకన్న, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కనకయ్య, హనుమంతరావు, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితమైన ధర్మకి సంతాపం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-చంద్రుగొండ

గిరిజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, పార్టీ మాజీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి, మండల మాజీ జడ్పీటీసీ గూగులోతు ధర్మ ఉద్యోగం త్యాగం చేసి తుది శ్వాస వరకు ప్రజాసేవకే అంకితమై, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన ధర్మ మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ మండల కార్యదర్శి ఐలూరు రామ్ రెడ్డి అన్నారు. ఆయన మృతికి సోమవారం నివాళులర్పించి సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, వేణు, రాయి రాజా, నాయకులు దాసరి సీతారాములు, చల్లపల్లి రాజా, కాంతారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వారాది సత్యనారాయణ తదితరులున్నారు.

బీఆర్ఎస్ పోలింగ్ బూత్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-చంద్రగొండ



మండలంలోని రావికంపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రావికంపాడు గ్రామ కార్యకర్తల సమక్షంలో మండల బీఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. మండల నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అమలు చేయ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకే ఓటేయండి అని గుర్తును చూపిస్తూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రసూల్, శివ, వెంకటేశ్వర్లు, బాబు, రావికంపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు భూపతి రమేష్, కొదుమూరు జనార్ధన్, చిమట పుల్లయ్య, గాలం రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంతిమ యాత్ర....కన్నీటి నివాళి

నవతెలంగాణ-కొత్తగూడెం

గిరిజన సంఘం రాష్ట్ర నేత, సీపీఎం సీనియర్ నాయకులు, ఎర్ర జెండా ముద్దు బిడ్డ, అందరికీ ఆప్తుడు...గుగులోత్ ధర్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించారు. హైదరాబాద్ నుండి కొత్తగూడెం, విద్యానగర్ కాలనికి తీసుకువచ్చారు. సోమవారం రాజకీయ, వ్యాపార, గిరిజన సంఘాలు, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ధర్మ జన్మస్థలం అయిన సుజాత నగర్ మండలంలో మంగపేట గ్రామానికి సాయంత్ర కన్నీటి వీడ్కోలుతో అంతిమ యాత్ర నిర్వహించారు.

సీపీఐ(ఎం)కి విశేష సేవలు అందించిన ధర్మా

నవతెలంగాణ-ఇల్లందు



ఇల్లందు డిజైన్లో సీపీఐ(ఎం) పార్టీకి విశేష సేవలు అందించిన గుగులోత్ ధర్మ సేవలు మరువలేని వని పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా నాయకురాలు మెరుగు రమణ, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లందు డివిజన్లో వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేత, ఇల్లందు మాజీ సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుగులోత్ ధర్మా అనారోగ్యం కారణంగా తుదశ్వాస విడిచారు. కొత్తగూడెం విద్యనగర్లో వారి స్వగృహంలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి స్వంత గ్రామం మంగపేటలో వారి అంత్యక్రియలు నిర్వహించారు. వారికి సీపీఐ(ఎం) అఖిల భారత, రాష్ట్ర, జిల్లా నేతలు, సీపీఐ, ప్రజా పంథా, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు, అశేష ప్రజానీకం నివాళులర్పించారు.

ధర్మ పార్థివ దేహానికి డీవీ నివాళి

గిరిజన సంఘం రాష్ట్ర నేత, సీపీఐ(ఎం) సీనియర్ నేత గుగులోత్ ధర్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వారి స్వగృహం నందు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ పాల్గొన్నారు.

శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం

- మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

నవతెలంగాణ-చంద్రుగొండ



రాష్ట్రంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆ సంఘం బలోపేతానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య స్పష్టం చేశారు. చంద్రుగొండలో జరిగిన మండల మున్నూరుకాపు కులస్తుల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో మున్నూరుకాపులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, గిరిజనేతరులుగా ఈ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయపార్టీ అయితే అత్యధిక సీట్లు మున్నూరుకాపులకు ఇస్తుందో ఆ రాజకీయ పార్టీకి నైతిక మద్దతు ఇస్తామన్నారు. అనంతరం ఘనంగా కొండ దేవయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మహేందర్, వల్లాల ప్రసాద్, ఆదిమల్ల కొటేశ్వరరావు, బాపట్ల మురళి, యుఎస్ ప్రకాశరావు, మండల అధ్యక్షులు నరసింహరావు, వెంకటేశ్వర్లు, క్రిష్ణయ్య, రమేష్, కొటేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ-టేకులపల్లి

అమరవీరుల ఆశయాలను సాధిద్దామని ప్రజాపంథా మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి అన్నారు. సోమవారం టేకులపల్లిలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులను స్మరిస్తూ పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు జరుపుల సుందర్, భూక్యా పంతుల్, లింగ, నాగన్న, మోతిలాల్, పాల్యా సీతారాములు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి

- మావోయిస్టు పార్టీ దక్షిణ జోనల్ కమిటీ పిలుపు

నవతెలంగాణ-చర్ల

ఈనెల 7వ తారీకు నుండి చత్తీస్గడ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ దక్షిణ జోనల్ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం ఆమెరకు మండల పరిధిలోని కుర్నపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు బ్యానర్లు పోస్టర్లు వెలిశాయి. కాగా ఈనెల ఏడవ తారీఖున బీజాపూర్ దంతేవాడ, సుక్మా జిల్లాలలో మొదటి విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే చతిస్గడ్‌లో జరగబోయే ఎన్నికలకు తెలంగాణలో బహిష్కరించాలంటూ మావోయిస్టులు ప్రచారం చేయడం మండల వ్యాప్తంగా చర్చనీయమైంది.

వరదల బిల్లుల చెల్లింపులో జాప్యం

(మొదటిపేజీ తరువాయి..)

పెట్టామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై గురువారం మొండికుంట గ్రామానికి చెందిన బద్దం చంద్రకళ తాను చిరు కిరాణా వ్యాపారినని తనకు రెవెన్యూ వారు వరదల సమయంలో తన కొట్లో చేసిన అప్పు రూ.16800 ఇవ్వాలని ఆందోళన చేపట్టింది. సుమారు గంటపాటు కార్యాలయం ముందు బైఠాయించి కూర్చుంది. దీంతో రెవెన్యూ అధికారులు ఏం చేయాలో అర్థం కాక మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డిని సహాయం కోరడంతో ఆయన వచ్చి ఆ సొమ్ము తాను ఇస్తానని హామీ ఇవ్వడంతో సదరు మహిళ ఆందోళన విరమించింది. రెవెన్యూ అధికారులు బాధితులకు బిల్లులు చెల్లించకుండా ఇలా వ్యవహరిస్తే మునుముందు రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులకు ఎలా సహకరిస్తారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వరదల సమయంలో అధికారులకు ఆసరాగా నిలిచి అప్పులు పెట్టిన వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు.

విలేఖరి నుంచి...ఎమ్మెల్యే అభ్యర్థి వరకు

(మొదటిపేజీ తరువాయి..)

డివిజన్ కార్యదర్శిగా పనిచేసిన కూనంనేని 2005లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్నికయ్యారు. శాసనసభకు గతంలో రెండు ఉపాధ్యాయులు పోటీ చేసిన ఆయనకు గెలుపు దక్కకపోయినా గణనీయమైన ఓట్లు సాధించారు. 1999,2004 ఎన్నికల్లో సుజాతనగర్ అసెంబ్లీ తరఫున బరిలో నిలిచారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి వనమా వెంకటేశ్వరరావు టీడీపీ మద్దతు సీపీఐ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు పోటీ చేయగా ప్రజలు కూనంనేని గెలిపించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీతో పొత్తుతో కాంగ్రెస్ అధిష్టానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కేటాయించడంతో కూనంనేని సాంబశివరావు మళ్లీ బరిలో నిల్వనున్నారు.





ఇల్లందులో రెండు నామినేషన్లు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చీమల
- న్యూడెమోక్రసీ అభ్యర్థిగా కష్ణ

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున చీమల వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణలు సోమవారం రిటర్నింగ్ అధికారి కాశయ్యకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. చీమల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు మండలంలోని సుదిమల్ల గ్రామానికి చెందినవారు. న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ సీనియర్ పార్టీ నేత, మాణిక్యారం గ్రామ పంచాయతీకి రెండో విడత సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. దీంతో ఇల్లందు నియోజకవర్గంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసుకున్న వారి సంఖ్య ఇప్పటివరకు ఐదుకు చేరుకుంది.

కేసీఆర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- టీబీజీకేఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కెసీఆర్‌ను ఆశీర్వదించడంతో పాటు పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అంబేద్కర్ పార్క్ పక్కనే ఉన్న సీ 2, స్పెషల్ డీ క్వార్టర్‌లలో మూడవ రోజు సోమవారం ప్రచారం నిర్వహించారు. అయన వెంట నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజి, యస్వియస్‌యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అన్ని గనుల, డిపార్ట్ మెంట్‌ల ఫిట్ సెక్రటరీలు, ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తా

- బీఫాం ఇవ్వకుంటే రెబల్‌గా పోటీ చేస్తా
- సర్వేలు అబద్ధం
- పార్టీ మారినవారికి అవాశం ఇవ్వొద్దు
- టీపీసీసీ సభ్యులు చీమల వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఇల్లందు

లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తా..బిఫాం ఇవ్వకుంటే రెబల్‌గా పోటీ చేస్తానని టీపీసీసీ సభ్యులు చీమల వెంటేశ్వర్లు అన్నారు. నామినేషన్ వేయడానికి టిపిసిసి సభ్యులు, నియోజకవర్గ సీనియర్ నేత చీమల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సుభాస్ నగర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన రెండు కిలోమీటర్లు సాగింది. నియోజకవర్గంలోని టేకుల పల్లి, కామేపల్లి, గార్ల,బయ్యారం, ఇల్లందు మండలాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో ప్రదర్శలలో పాల్గొన్నారు. డప్పువాయిధ్యాల మధ్య ప్రదర్శన ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం గోవింద్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని పనిచేస్తున్నానని అన్నారు. లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తానని అన్నారు. అధిస్టానం పనితనం చూడాలని సీనియర్‌లకు అవకాశం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సర్వేలు అబద్ధమన్నారు. దొడ్డిదారిలో నిర్వహించారన్నారు.2014 ఎన్నికల్లో పోటీ చేస్తానని జాతీయ నేత రాహుల్ గాంధీని కలిశానని ఆనాడు కోరం కనకయ్యకు అవకాశం ఇచ్చారని తెలిపారు.

2018 ఎన్నిలకల్లో హరిప్రియకు అవకాశం ఇచ్చిందని ఇద్దరూ గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం కోరం కనయ్య కాంగ్రెస్ పార్టిలో చేరారని అన్నారు. పార్టీని మోసం చేసి వెళ్ళిన వారికి మళ్ళీ అవకాశం ఇవ్వడం దారుణమన్నారు.ఇలా అవకాశం ఇస్తే రెబల్‌గా పోటీలో ఉంటానని అధిస్టానాన్ని హెచ్చరించారు. పార్టీ మారిన వారికి మళ్ళీ టికెట్ ఇవ్వద్దని అధిస్టానాన్ని కోరారు.

జోరువానలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా ప్రచారం



నవతెలంగాణ-ములకలపల్లి

అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ములకలపల్లి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా గొడుగుతో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం చేపట్టి అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చెబుతూ ఓట్లు అభ్యర్ధించారు. మండల పరిధిలోని రాచన్నపేట, రాచన్నగూడెం, మోటుగూడెం, పాత జిన్నెలగూడెం, కొత్త జిన్నెలగూడెం, ముత్యాలంపాడు, జగన్నాధపురం, తోగ్గూడెం, నర్సాపురం, చింతపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మోటుగూడెంకు చెందిన మహిళలు మోటుగూడెం నుంచి పాత గుండాలపాడుకు మార్గం చాలా ఇబ్బందికరంగా ఉందని... రోడ్డు, బ్రిడ్జిలు కావాలని కోరగా ఎన్నికల అనంతరం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాచన్నపేటకు బీటీ రోడ్డు ఇచ్చినందుకు, తోగ్గూడెంకు బీటీ రోడ్డు, పాఠశాల ప్రహరీ ఏర్పాటు చేసినందుకు, చింతపేటకి తారు రోడ్డు, సీసీ రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయడం మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికల్లో తప్పకుండా మా ఓట్లు మీకేనంటూ బీఆర్ఎస్కు మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామన్నారు. జగన్నాధపురంలో కనకం భిక్షం కుమార్తె జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీలు, మండల నాయకులు, సర్పంచ్లు, ఉపసర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రత గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి

నవతెలంగాణ-చంద్రుగొండ

ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినాయని, సంక్షేమ పథకాలు అందిన ప్రతి గడపను బిఆర్ఎస్ క్యాడర్ తట్టి ఓటు అడుగుతుందని అశ్వరావుపేట బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జీ ఉప్పల వెంకటరమణ స్పష్టం చేశారు. సోమవారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓటు అడిగే హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ 50ఏండ్ల పాలనలో చేసిందేమి లేదన్నారు. సమైక్య రాష్ట్రంలో పడ్డ కష్టాలు ఇక స్వరాష్ట్ర ప్రజలు పడే స్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మండల అధ్యక్షులు దార వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, సయ్యద్ రసూల్,భూపతి రమేష్, నరుకుళ్ల సత్యనారాయణ, మండల రైతు సమితి సభ్యులు నరుకుల్ల వాసు నల్లమోతు వెంకటనారాయణ, సురా వెంకటేశ్వరరావు, కళ్లెం వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇర్పా లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపి, బీఆర్ఎస్‌లను ఓడించడానికి అన్ని శక్తులు ఐక్యం కావాలి

- న్యూడెమోక్రసీ జాతీయ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య

నవతెలంగాణ-ఇల్లందు

దేశానికి ప్రమాదకారిగా మారిన బీజేపి, బీఆర్ఎస్‌లను ఓడించడానికి అన్ని శక్తులు ఐక్యం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. మాణిక్యారం సర్పంచ్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నేత మోకాళ్ళ కృష్ణ సోమవారం నామినేషన్ దాఖాలు చేసిన సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీజేపి ప్రధాన శత్రువన్నారు. బీఆర్ఎస్‌ది నిరంకుశ పాలన్నారు. రెండు పార్టీలు ప్రజలకు మేలు చేసిందేమి లేదన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా పథకాల పేరుతో మభ్యపెడుతున్నారని అన్నారు. ఎంఎల్ఏ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి గెలిచిన కోరం,హరిప్రియలు బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి కండువాలు కప్పుకున్నారని విమర్శించారు. మాజి ఎంఎల్ఏ చాలపల ఎర్రయ్య నుండి 6 పర్యాయాలు గెలుపొంది గుమ్మడి నర్సయ్య వరకు అవినీతికి తావులేని విధంగా ప్రజలకు సేవలందించారని వారి బాటలో నడుచుకుంటానని అన్నారు. ఇల్లందు నియోజకవర్గ అసెంబ్లి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్దిగా పోటీ చేస్తున్నానని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ

నవతెలంగాణ-మణుగూరు

దానధర్మ ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాధా ఆధ్వర్యంలో సోమవారం అనాధలకు ఆహార పదార్ధాలను పంపిణీ చేశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫిష్ మార్కెట్, సురక్ష బస్టాండ్, శివలింగాపురం మెయిన్ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, పట్టణంలోని వివిధ కూడలిలలో ఆకలితో అలమటిస్తున్న వృద్ధులు, అనాధలకు పేదవారికి సుమారు 100 మందికి ఆహార పదార్ధాలను అందజేశారు. అన్నారం గ్రామంలో దానధర్మ ట్రస్ట్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో స్వయంగా ఆహార పదార్ధాలను వండి ప్యాక్ చేసి పంపిణీ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామం నుండి సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్‌తో గూడెం గ్రామ పంచాయతీలోని సమ్మక్క, సారక్క గుడి ప్రాంగణంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, స్వరూప, రజిత, శ్రావణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సాయి బాలాజీ స్వీట్స్, బేకరి అండ్ మిల్క్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడులో మెయిన్ రోడ్ సెంటర్ నందు కొండ వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ నందు సోమవారం సాయి బాలాజీ స్వీట్స్, బేకరి అండ్ మిల్క్ షాప్ ప్రారంభించినట్లు ఆ షాప్ యజమాని అనిల్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా షాప్ నందు స్పెషల్ స్వీట్స్, తదితర ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయని అలాగే వివాహ శుభ కార్యక్రమములకు ఆర్డర్లపై సప్లై చేస్తున్నట్లు తెలిపారు. తామంతా తప్పక విచ్చేసి మా వ్యాపారాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని రావికంపాడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న బెనర్జీ సోమవారం ఉదయం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మద్దిరాల చినపిచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఇస్లావత్ రమేష్ వెంకటేశ్వర్లు సంతాపం, సానుభూతిని తెలిపారు.

నేడు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలోని 21,20,19,18,17 వార్డుల్లో ప్రజలను కలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని హరిప్రియ నేడు పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ 24 వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొననున్నట్లు జయప్రదం చేయాలని పట్టణ కమిటీ పేర్కొంది.



ఐరాస పర్యావరణ ఆడిటింగ్ బృందం పర్యటన

నవతెలంగాణ -బూర్గంపాడు

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయంగా "కార్బన్ క్రెడిట్ " ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ నమోదు చేసిన పయ నీర్ అసోసియేషన్ భద్రాచలం నేతృత్వంలోజీకేఎ ఫ్ అగ్రో ఫారెస్ట్రీ సంస్థ పని చేస్తున్న బృందం బూర్గం పాడు మండలంలోని సోంపల్లి గ్రామంలో పర్యటించింది. ఈ థర్డ్ పార్టీ వాలిడేషన్ ప్రక్రియలో భాగంగా కార్బన్ చెక్ సంస్థ ఆడిటింగ్ బృందం సభ్యులు లలిత్, ప్రశాంత్ కార్బన్ ప్రాజెక్ట్‌కి సంబంధించినటువంటి డాక్యుమెంట్స్‌ని, సంస్థ పనితీరును జీకేఎఫ్ సంస్థ రైతులతో పాటు వివిధ రైతు సంఘాలతో చేసుకున్న ఒప్పంద పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ పని తీరును రికార్డుల నిర్వహణ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సోంపల్లి గ్రామంలోని గ్రామ ప్రజలను, గ్రామ పెద్దలు పండగ రాములు, తాటి లక్ష్మి, తాటి శంకరమ్మతో పాటు తదితరుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృంద సభ్యులు లలిత్, సంస్థ అధిపతి పాషా, క్లైమ్ ట్రిక్ సంస్థ ప్రతిని ధులు షాహిద్ మృదుల్, సోంపల్లి రైతులు రాములు, రమేష్, వెంకన్న, రామిరెడ్డి పర్యటనలో పాల్గొని కమిటీ సభ్యులకు తమ వ్యవసాయ క్షేత్రాలను చూపించడంతో పాటు తమ సాగు పద్ధతులను కమిటీ సభ్యులకు వివరించారు.

మాజీ ఎంపీపీ మోకాల వెంకటమ్మకు సన్మానం

నవతెలంగాణ-ఇల్లందు



మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ మోకాల వెంకటమ్మ, స్వరూప ఉపాధ్యక్షులు చెంచమ్మలకు క్యాంపు కార్యాలయంలో సోమవారం జెడ్పి చైర్మన్ కోరం కనకన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాయం లలిత, తాటి సుక్కమ్మ, కల్తి పద్మ, ఎంపీటీసీలు మండల రాము, మహేష్ పోనియం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, బిఎన్. రేణుక, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎదులపల్లి అన సూర్య, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, సెక్రటరీ జాఫర్, సాంబ, ప్రసాదు, ఆనంద్, శారద, పద్మ నిర్మల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కార్యదర్శి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వారు వీరు...వీరు వారు అవుతున్నారు. నిన్న మొన్నటి వరకు పార్టీలో కొనసాగిన కొంత మంది నాయకులు పార్టీలు మారుతున్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా మండల కార్యదర్శి కొప్పుల సాగర్ సోమవారం భద్రాచలం తాజా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పొదెం వీరయ్య మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విదంగా ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు లంకా శ్రీనివాసరావు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, శీరపు అప్పలరెడ్డి, దర్శి సాంబశివరావు, కుర్సం మారయ్య, తెల్లం హరికృష్ణ, లంకా శివ, కోడి చంటి, తోటమళ్ల హరికృష్ణ, కొమరం బాలరాజు, వర్షాగౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయం

- ఎన్నికలలో దొరలు కాదు... ప్రజలు గెలవాలి
- మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లుభట్టి విక్రమార్క

నవతెలంగాణ - ఎర్రుపాలెం



అవినీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకాశానికి ఎదిగి పోయిందని మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. ప్రజల సంపదని దోపిడి చేసిన అత్యంత అవినీతి పరులు బిఆర్ఎస్ పాలకులని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని రామన్నపాలెం, ఇనగాలి, ములుగుమాడు, సకినవీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు,పెగళ్లపాడు, ఎర్రుపాలెం, ఎస్సీ కాలనీ, తెల్లపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భట్టి మాట్లాడుతూ ప్రజల సంపదను బిఆర్ఎస్ దోపిడీ చేసినందు వల్లే పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో గెలవాల్సింది దొరలు కాదని గెలవాల్సింది ప్రజలని అన్నారు. దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటు పడుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, బండారు నరసింహారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, అనుమోలు వెంకట కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, బుర్ర నారాయణ, నాయకులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వయ్యారిబామ ఆగడాలకు అంతులేకుండా పోయింది

- వంద కోట్ల రూపాయల అవినీతి
- పువ్వాడ అజయ్‌పై తుమ్మల విమర్శలు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని స్థానిక 46, 47, 48వ డివిజన్‌లో రోడ్ షో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అభ్యర్థి మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం "వయ్యారి బామ" ఆగడాలకు అంతులేకుండా పోయిందని, గోళ్లపాడు ఛానల్‌కు నా హయాంలో డెబ్బై కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే దాన్ని నూట డెబ్బై కోట్లకు అంచనాలు పెంచుకుని వంద కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు.అందులో ఎవరి వాటా ఎంతో త్వరలోనే బయటకు వస్తుందని అన్నారు. బొక్కలగడ్డ ప్రాంతంలో పేదలు నివసించే ప్రాంతమని, సంవత్సరానికి ఒకసారి వచ్చే మున్నేరు వరదలు వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని, మంత్రి మాత్రం ఓట్ల రాజకీయం కోసం ఎన్నికల నోటిఫికేషన్‌కి ఒక్కరోజు ముందు హడావిడిగా శంకుస్థాన చేసి చేతులు దులుపుకున్నాడనీ విమర్శించారు. ప్రజల రక్షణ కోసం ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తాను గెలిచిన నెలరోజుల్లోనే నిర్మాణ పనులను ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. తాను ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించిన సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని కేవలం నా హయాంలో నిర్మాణం పూర్తయ్యిందనే దుగ్ధతో పది సంవత్సరాల పాటు దాన్ని ప్రారంభం చేయకుండా సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే దుర్మార్గపు రాజకీయం చేస్తున్నాడని, డబ్బులు ఇచ్చో, బెదిరించో నువ్వు రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజలే నీకు సరైన బుద్ది చెబుతారని, నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసం అని తుమ్మల ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, యర్రం బాల గంగాధర్‌తిలక్, బాణాల లక్ష్మన్, బొజెడ్ల సత్యనారాయణ, షేక్ రజ్జి, నాలం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నా ప్రాణం ఉండగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పోనియ్యను..

- బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్



నా ప్రాణం ఉన్నంతవరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎక్కడికి పోనియ్యను..మార్కెట్‌లో నా శ్వాసలో ఉంది.. నా గుండెల్లో ఉంది.. అని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం సోమవారం గ్రెయిన్ మార్కెట్‌లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు.అనంతరం పువ్వాడ అజయ్ పలువురు రైతులు, కార్మికులు, వ్యాపారులను కలిసి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఒక మహనుభావుడు ఇక్కడ నుండి మార్కెట్ మద్దులపల్లికి తరలించాలని చూశాడని, తీవ్ర ప్రయత్నం చేసిన దరిమిలా తాను దానికి అడ్డుకట్ట వేసినా అని అన్నారు. కార్యక్రమంలో భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, జి వై.నరేష్, మన్నెం కృష్ణ, వేములపల్లి వెంకన్న, ఉప్పలరావు, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, నున్నా మాధవరావు, దేవత అనిల్, ఏడ్లపల్లి సతీష్, మాటేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పని చేసే నాయకుడు కావాలా..!
మాటలు చెప్పే నాయకుడు కావాలా..?

- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కూసుమంచి



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, పనిచేసే నాయకుడు కావాలా..! అప్పుడప్పుడు వచ్చి మాటలు చెప్పి, కనపడకుండా పోయే నాయకుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను లోకల్ ..నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి చేతనైన సేవలు చేసే నాయకుడిని, ఎవరో పరాయివారు వచ్చి మాటలు చెప్పి తప్పించుకుని పోతారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన దగ్గర నుంచి నేటి వరకు మీకు చేదోడు వాదోడుగా వున్నానని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఇంటూరి బేబీ, జక్కేపల్లి సొసైటీ చైర్మన్ నలబోలు చంద్రారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కందాళ కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

ఖమ్మంరూరల్: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి మండల పరిధిలోని పెద్దతండాలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కందాళ ఉపేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మరింతగా అందుతాయన్నారు. ప్రభుత్వ నిధులతో పాటుగా, సొంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసే ప్రజాప్రతినిధి కేవలం కందాళ ఉపేందర్ రెడ్డి మాత్రమే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి, స్థానిక నాయకులు రెడ్యానాయక్, మోహన్‌నాయక్, వీరన్న, కృష్ణ, మేకల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజెండా పోరాటంతోనే నియోజకవర్గ అభివృద్ధి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత బండారు రవికుమార్
- రాజయ్య, బుజ్జి స్ఫూర్తితో అభివృద్ధికి పాటుపడుతాం
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య
- ప్రాణ త్యాగాలు చేసి గత ఎమ్మెల్యేలు భద్రాద్రిని కాపాడుకున్నారు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-భద్రాచలం

కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో లేకపోయినప్పటికీ గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేల హయాంలో భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి చెంద లేదా...? ఆనాటి ఎర్ర జెండా పోరాటంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో భద్రాచలంలో మూడవ వాటర్ ట్యాంకు, ఎన్టీ రామారావు హయాంలో రెండవ వాటర్ ట్యాంకు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు సాధించిన విషయాన్నీ గుర్తు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి మరోలా ఉండేదని పేర్కొన్నారు. ఎంపీగా పనిచేసిన మీడియం బాబురావు హయాంలో ఎంపీ లాడ్స్ నిధులతో భద్రాచలం అభివృద్ధి ఎలా జరిగిందో గుర్తు చేశారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ బ్లాక్, ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి వార్డు ఏర్పాటు, బీఈడీ కాలేజీలో లైబ్రరీ, మైనార్టీలకు బిల్డింగు, పెన్షనర్లకు బిల్డింగు... ఇలా అనేక భవన నిర్మాణాలను చేయడం జరిగిందని తెలిపారు. సీపీఐ(ఎం) ఎంపీలు, ఎమ్మెల్యేలు కాకుండా ఇతర ఎంపీలు ఎమ్మెల్యేలు భద్రాచలం అభివృద్ధికి ఎవరైనా పాటుపడ్డారా అని ఆయన ప్రశ్నించారు.

డబ్బు లేనోళ్లను గెలిపించాలని ప్రజలు అనుకుంటే గెలుపు పెద్ద సాధ్యం కాదని తెలిపారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు కాకుండా ఇతర ఎమ్మెల్యేలు తాము మచ్చలేని ఎమ్మెల్యే అని చెప్పుకునే పరిస్థితి ఉందా అని బండారు ప్రశ్నించారు. పోలవరం గురించి మాట్లాడకపోయే పరిస్థితి ఉంటే అటువంటి నయవంచక పార్టీ ఉండి ప్రయోజనం ఏమిటని తెలిపారు. ఈ ప్రాంతం అస్తిత్వానికే ప్రమాదం వచ్చిన సమయంలో ప్రజలను గురించి పట్టించుకోకపోతే గెలిచినా ఆ పార్టీల వల్ల ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆనాడు మీడియం బాబురావు ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం కలిపే విషయంలో అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఉండేవారని వ్యాఖ్యానించారు. అటవీ హక్కుల చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టేలా పోరాడిన మీడియం బాబురావు కృషిని గుర్తు చేశారు. ముంపుపై ఎప్పుడో క్లారిటీ తీసుకొచ్చేవారని, 100 కోట్లు 1000 కోట్ల గురించి అసెంబ్లీలో పోరాడేవారని బండారు వ్యాఖ్యానించారు.

రాజయ్య, బొజ్జి స్ఫూర్తితో అసెంబ్లీలో పోరాడుతా : కారం పుల్లయ్య

ప్రజా సమస్యలపై చిన్న వయసు నుండే పోరాటాలు చేస్తున్నానని, పాదయాత్రలు చేశానని భద్రాచలం ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే, గత సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు సున్నం రాజయ్య, కుంజా బొజ్జి స్ఫూర్తితో అసెంబ్లీలో పోరాటం చేసి భద్రాచలం నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని భద్రాచలం నియోజకవర్గం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. భద్రాచలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు కృషి చేస్తానని, ఆంధ్రాలో కలిపిన ఐదు పంచాయతీలు భద్రాచలంలో కలిపేందుకు ప్రయత్నిస్తానని, గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఎత్తైన ప్రదేశాల్లో ఇల్లు కట్టించేందుకు పోరాటాల నిర్వహిస్తానని, సీతమ్మ ప్రాజెక్ట్, కోరేగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రయత్నిస్తానని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకై పోరాటం చేస్తానని, దాని పేరు ప్రాజెక్టు చివరి భూములకు నీళ్లు అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. కరకట్ట పొడిగింపుకు ప్రయత్నిస్తానని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది నియామకానికి ప్రయత్నిస్తానని, ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానని, వద్దిపేట, పాలెం వాగు, మోడీ కుంట ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుకు ప్రయత్నిస్తానని, అంగన్వాడి, ఆశ వర్కర్లు, డైలీ వేజ్, ఆటో హమాలీ కార్మికులకు కనీస వేతనం లభించేలా కృషి చేస్తానని, వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు ఇచ్చేందుకు పోరాటం చేస్తానని... ఇలా అపరిష్కృత సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి అసెంబ్లీలో ప్రజా గొంతును వినిపిస్తానని పేర్కొన్నారు.

ప్రాణ త్యాగాలు చేసి గత సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు అభివృద్ధికి పాటుపడ్డారు : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

గతంలో భద్రాచలం ఎమ్మెల్యేలుగా పని చేసిన సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు ముర్ల ఎర్రయ్యరెడ్డి, కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలు మచ్చలేని నేతలని, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి వారు ప్రాణ త్యాగాలను సైతం చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. అటువంటి ప్రజానేతల వారసుడే కారం పుల్లయ్య అని, గిరిజన ప్రజా ఉద్యమాల్లో సుదీర్ఘకాలంగా పోరాటం చేసిన చరిత్ర కారం పుల్లయ్యకు ఉందని తెలిపారు. నిండైన మనసుతో ఈ ఎన్నికల్లో కారం పుల్లయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో ప్రజలు గెలిపించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యమని, పోరాడే శక్తులకు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ పాత్రికేయ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి, కే. బ్రహ్మాచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, బండారు శరత్ బాబు, బి.వెంకటరెడ్డి, వై. వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | నవంబర్ 07 2023 www.navatelangana.com

ప్రియునితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

నవతెలంగాణ-అశ్వారావుపేట

ప్రియునితో కలిసి భార్య భర్తను హత్య చేసిన సంఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని మల్లాయిగూడెంకు చెందిన కొమరం వెంకటేశ్(32)కు భార్య సత్యవతి, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా ఈ నెల 2వ తేదిన తన కుమార్తె జ్ఞాన ప్రియను గాడ్రాల గ్రామంలోని వాళ్ల అమ్మమ్మ ఇంటి వద్ద దింపి వచ్చేందుకు వెళ్లాడు. తిరిగి ఆ రోజు రాత్రి ఇంటికి రాలేదు. తెల్లవారే 3వ తేదిన దబ్బతోగు - మల్లాయిగూడెం మార్గ మధ్యలో రక్తపు మడుగులో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా పడి ఉన్నాడు. అయితే ఘటన స్థలంలో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందినట్లు ఉండగా, కుటుంబీకులు, తల్లి సైతం వెంకటేశ్ మృతిపై అనుమానం వ్యక్తం చేసింది. దాంతో అదే రోజు మృతుడి తల్లి కొమరం నాగమ్మ పోలీసులకు అనుమానాస్పద మృతిగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు



చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా రోడ్డు ప్రమాదం కాదని హత్య చేసినట్లు తేలింది.అశ్వారావుపేట మండలం గోపన్న గూడెం కు చెందిన గొంది లక్ష్మణరావు అనే వ్యక్తితో కొమరం వెంకటేశ్ భార్య కొమరం సత్యవతి తో గత కొంతకాలంగా వివాహేతర సంబంధాన్ని సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తమ వివాహేతర సంబంధానికి భర్త అడ్డు పడుతున్నాడు అనే నెపంతో భార్య,తన ప్రియుడు తో కలిసి హత్యకు పథకం పన్నారు.ఈ పథకం ప్రకారమే గాడ్రాల వెళ్లిన వెంకటేశ్ తిరిగి రాత్రి 7 గంటల సమయంలో స్వగ్రామానికి ద్విచక్రవాహనం పై వస్తుండగా దబ్బతోగు - మల్లాయిగూడెం మార్గమధ్యలో దారి కాశారు. వారిద్దరి ముందస్తు ప్రణాళిక ప్రకారం ద్విచక్రవాహనం పై వస్తున్న వెంకటేశ్ ను ఒక్కసారిగా అడ్డగించి,రోడ్డు పక్కకు లాక్కుని వెళ్ళి చెట్ల పొదలు లో ముందే సిద్ధం చేసుకున్న కొడవలి,రాయితో అతనిపై దాడికి పాల్పడి హతమార్చారు. ఆ తర్వాత వెంకటేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు చిత్రీకరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సీఐ వివరించారు. మృతుడి తల్లి నాగమ్మ ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ఈ కేసు మిస్టరీ ని ఛేధించడం విశేషం. హత్య కేసులో ముద్దాయిలు ఇద్దరినీ అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి హత్యకు వినియోగించిన కొడవలితో పాటు రక్తపు మరకలు ఉన్న రాయి ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అనంతరం నిందితులను సత్యవతి,గొంది లక్ష్మణ్ రావును కోర్టుకు తరలించారు.



కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మణుగూరు

మండల సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ గ్రామంలోనీ 132వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిరనాకి నవీన్, సమితి సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, మండల నాయకులు సురేష్, మానస, ఆదిలక్ష్మి, మురళి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మణుగూరు

మండల కేంద్రంలో దారుణ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వరకట్న వేధింపులకు తట్టుకోలేక ఓ మహిళ ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే...సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహించే విధులు నిర్వహించే అజయ్ కుమార్ భార్య ప్రియాంక (33) భర్త, అత్త వరకట్న వేధింపులు తాళలేక పీవీ కాలనీ క్వార్టర్స్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర

అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. మధిర మండలం లోని జాలిముడి, మల్లారం, రొంపిమల్ల గ్రామాల్లో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని సోమవారం కమల్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని జాలిమూడి, మల్లారం, రొంపి మల్ల గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఆయన నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.



జాతీయ స్థాయి కరాటే పోటీలలో

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ భద్రాచలం రూరల్

ఖమ్మంలో 27వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు చెందిన మేడ రాజుల రంజిత్ కుమార్ దుర్గ దంపతుల కుమార్తె చిరు హాసిని 5వ తరగతి బంగారు పతకంతో పాటు గ్రీన్ బెల్ట్ సాధించారు. లాగే ఈ దంపతులకు చెందిన పునీత్ కుమార్ 1వ తరగతి లిటిల్ ఫ్లవర్స్ పాటశాలకి చెందిన విద్యార్థికి తృతీయ బహుమతితో పాటు గ్రీన్ బెల్ట్ సాధించారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిగా రంగాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను కల్పిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల విద్యార్థులు సాధించిన విజయం పట్ల పట్టణ ప్రముఖులు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

తెల్లం గెలుపు కోరుతూ మోటార్ రథం ద్వారా ప్రచారం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ సోమవారం మండలంలోని పలు గ్రామాలలో మోటార్ సైకిల్ రథం ద్వారా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వీరాభిమాని భద్రాచలం పట్టణానికి చెందిన ప్రకాష్ ఆద్వర్యంలో ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రచార పత్రాలతో పాటు కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన వివిద సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తు పై ఓట్లు వేసి స్థానికుడు ప్రజా వైద్యుడు తెల్లం వెంకట్రావును అత్యధిక మెజారీటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపిపి రేసు లక్ష్మీ, జెడ్పీటీసి తెల్లం సీతమ్మ, పార్టీ మండల ప్రదాన కార్యదర్శి కణితి రాముడు, మండల అధికార ప్రతినిధి యండి జానీపాషా, దిశ సభ్యులు పెద్దనల్లబల్లి సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు(శివాజీ) తనుకి కామేష్, తంత్రపల్లి వెంకటేశ్వరరావు, మట్టా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల్లో సమస్యలు కోకొల్లాలు

- అ సమస్యలు పట్టని వారికి ఓట్లు ఎందుకు...?

నవతెలంగాణ-కొత్తగూడెం

మున్సిపల్ వార్డుల్లో సమస్యలు కోకొల్లాలుగా ఉన్నాయని, సమస్యలు పట్టని నాయకులకు ఓట్లు ఎందుకు వేయాలని బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపాలిటీగా మారినప్పటికీ పట్టణంలో సమస్యలు మాత్రం ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. మన కొత్తగూడెం- మన కామేష్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీలోని 18, 19, 20 వార్డులో పర్యటించారు. ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతిని కుమారి, కోలా మల్లికా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకులపల్లి

మండల కేంద్రమైన టేకులపల్లిలోని శ్రీ కోదండ రామాలయంలో 7,8,9 తేదీలలో నిర్వహించే శ్రీ శ్రీ రామానుజ చార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ట మహొత్సవము కరపత్రమును సోమవారం ఆవిష్కరించారు. పూజా కార్యక్రమం దాత, విగ్రహ దాత, అన్నదాన దాత, కుడితి కళ్యాణి రఘు వీర రెడ్డి ఎస్.పి.నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్, శ్రీ కోదండ రామాలయంలో కర పత్రాలను ప్రత్యేక పూజా కార్యక్రమం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బోడ నిరోష, మంగీలాల్ నాయక్, బోడ సరిత, కుడితి చెన్న కేశవ రెడ్డి, సత్యనారాయణ, మాంగ్య నాయక్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.80 వేలు నగదు స్వాధీనం

నవతెలంగాణ-అశ్వారావుపేట

అధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆంధ్రప్రదేశ్, జంగారెడ్డి గూడెంకు చెందిన రంగా ప్రసాద్ దగ్గర ఎస్.ఐ శ్రీకాంత్ రూ.80 వేలు నగదును గుర్తించారు. ఆయన జంగారెడ్డిగూడెం నుండి కారులో హైద్రాబాద్ వెళుతున్నాడు. పట్టుబడిన నగదుకు ఆధారాలు చూపక పోవటంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అశ్వాపురం తహశీల్దారుగా స్వర్ణలత

నవతెలంగాణ-అశ్వాపురం

అశ్వాపురం తహసీల్దారుగా స్వర్ణలతను నియమిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత మూడు నెలల క్రితమే బదిలీపై అశ్వాపురానికి వచ్చిన రమాదేవిని కలెక్టరేట్కు బదిలీ చేశారు. నూతన తహసిల్దార్ మంగళవారం బాధ్యతలు చేపట్టినట్లు తెలిసింది.

నాలుగో రోజు 5 నామినేషన్లు

నలుగురు స్వతంత్రులు

నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట గిరిజన నియోజక వర్గం నెంబర్ 118కి జరుగుతున్న సాధారణ ఎన్నికలకు నాలుగో రోజు అయిన సోమవారం నాలుగు నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు. ఇందులో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు తరుపున తన మద్దతు దారులు మాదాల సతీష్ మరో ఇరువురు రెండో నామినేషన్ సెట్‌ను దాఖలు చేయగా కిషోర్ కల్లూరు, అంగోతు క్రిష్ణ, కుంజా నాగమణి, కంగాల కల్లయ్యలు స్వతంత్ర అభ్యర్ధులుగా నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, స్థానిక తహశీల్ధార్ క్రిష్ణ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థులు

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులు వాసం మంగయ్య, పాల్వంచ దుర్గలు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

గూడెంలో అకాల వర్షం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో సోమవారం రాత్రి అకాల వర్షం మొదలైంది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటుచేసుకుంది. సాయంత్రం 6 గంటల నుండి చల్ల గాలులు వచ్చాయి. ఉరుములు... మెరుపులతో వాతావరణంలో మార్పు చోటుచేసుకుంది. చిరు జల్లుతో మొదలైన వర్షం భారీగా కురిసింది. ఉరుములు...మెరుపులు.. పిడుగుపాటు శబ్దాలు భారీగా రావడంతో, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సింగరేణి, ప్రభుత్వ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో గూడెం అంధకారంగా మారింది. వర్షం వస్తుందని ఊహించని ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒక్కసారిగా వర్షం రావడంతో మార్కెట్లో ఉన్న ప్రజానికం ఉరుకులు, పరుగులతో షాపుల్లోకి వెళ్లారు. సుమారు గంటపాటు వర్షం కురిసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడండి



- ఓటు వీలువ తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయండి
- జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-కల్లూరు

ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సివిల్ సప్లై ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం కాటా చేయడానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులుతో ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై నిబంధన కనుగొనంగా ధాన్యం అమ్ముకోవడానికి తీసుకురావాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి కింటాకు రూ. 2,203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారీలకు ధాన్యం అమ్ముకోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా ఓటు విలువ తెలిపే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఓటర్ల చేతన వంటలు చేసేందుకు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడిఏ విజయనిర్మల, సీవిల్ సప్లై డిసిఓ విజయ్ కుమారి, డిటి సత్యనారాయణ, తాహసిల్దార్ సాంబశివుడు, ఎండిఓ బి.రవికుమార్, వ్యవసాయ అధికారి ఎం.రూప, సొసైటీ సీఈవో బిరవల్లి శ్రీనివాసరావు, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో మూడు కేంద్రాల ప్రారంభం

ఐకెపి ఆధ్వర్యంలో మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఏ పిడి విద్యా చందన్ సోమవారం ప్రారంభించారు. పుల్లయ్య బంజారా సమీపంలోని కాశ్మీర మహాదేవ క్షేత్రం ఆలయం ఆవరణలో, బత్తులపల్లి, కొర్లగూడెం గ్రామాల్లో, కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రావుల జయశ్రీ, ఏపీఎం, ఎం.వెంకట రామారావు, సీసీ వెంకట రామమ్మ కొనుగోలు కమిటీ సభ్యులు పెదబోయిన రామలక్ష్మి, సరిత, బుర్రి మాధవి, రమాదేవి, రామలక్ష్మి, శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

తల్లాడ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం తల్లాడ సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, అధికారులు సమన్వయంతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. మాయిశ్చరైజర్ వచ్చిన తర్వాతనే రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలనుండి ధాన్యం మన రాష్ట్రానికి రాకుండా మన రైతులకు ఇబ్బందులు లేని విధంగా చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మీలో ఒకటిగా ఉంటూ మీ సేవ చేస్తా



- చేసిన అభివృద్ధిని చూసి ఆలోచించండి
- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర

నవతెలంగాణ-కల్లూరు

మీ సమస్యను నా సమస్యగా తీసుకొని పరిష్కరిస్తూ మీలో ఒకడుగా ఉంటూ గత 15 సంవత్సరాలుగా సేవ చేశానని, మిగిలిపోయిన సమస్యల పరిష్కరించడం కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఓటర్లను కోరారు. సోమవారం యజ్ఞ నారాయణపురం, ఓబుల్‌రావు బంజర, ముచ్చవరం, తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ ప్రారంభంలో ప్రజలు పూలు చల్లుతూ మేళతాళాలతో అపూర్వంగా స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రధాన వీధులన్నింటిలోనూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లలో ప్రసంగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అవసరాలకు గుర్తించి సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ స్కీములను ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఏ ఇంట్లో ఆపద జరిగిన ఫోన్ చేస్తే ముంగిట వాలి మీ సమస్య పరిష్కారం కోసం కృషి చేసే వాడిని మీ వాడినని అన్నారు. కాంగ్రెస్ చెప్పే మోస పూరిత మాటలు నమ్మి అవకాశం ఇస్తే మళ్లీ పాత రోజులే తిరిగి వస్తాయని ఆ పొరపాటు చేయొద్దని హితవు పలికారు. మీకు సేవ చేసేది ఎవరు గుర్తించి వారిని అక్కున చేర్చుకోవాలని. అప్పుడే మీ జీవితాలు సుఖమయంగా మారతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలేపు రామారావు, గ్రామ సర్పంచులు రావి సూర్యనారాయణ, మాన్సింగ్, గంగవరపు శ్రీనివాసరావు, షరాబు వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మెన్ వెంకటేశ్వరరావు, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర

తల్లాడ : ఇటీవల వైరా బస్ స్టాండ్‌లో బస్ ఢీకొని కాలు కోల్పోయిన మల్లవరం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా మేడి తిరుపతమ్మను ఆదివారం రాత్రి బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గాధ సీతయ్య, అద్దంకి సంఘయ్య అద్దంకి చిట్టెమ్మ గాజుల నరసింహారావు కుటుంబాలను ఆయన పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విస్తృత ప్రచారం

మల్లవరం గ్రామంలో సండ్ర వెంకట వీరయ్య విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి గ్రామ ప్రజలు హారతి ఇచ్చి బొట్టుపెట్ట ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ నాకు ప్రజాభిమానమే ఆశీర్వాదం అన్నారు. తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.శ్రీనివాసరావు, సర్పంచ్ డి.సామ్రాజ్యం, రైతుబంధు మండల అధ్యక్షులు డి.వెంకట్ లాల్, వీర,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి. భద్రరాజు, సొసైటీ చైర్మన్ ఆర్ .వీర మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో ప్రజల భవిష్యత్తును మార్చే అవకాశాన్ని 'భట్టి' కి కల్పించండి

నవతెలంగాణ-బోనకల్

మధిర ఓటుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చే అవకాశాన్ని కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకు కల్పించాలని మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య, సతీమణి నందిని ఓటర్లను కోరారు. మండల పరిధిలోనే ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, చిరునోముల గ్రామాల్లో ఆదివారం రాత్రి మల్లు నందిని విక్రమార్క, మల్లు సూర్య విక్రమాదిత్యలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు, గూడ నరసయ్యశాస్త్రి, కర్నాటి రామ కోటేశ్వరరావు, సర్పంచులు యర్రంశెట్టి సుబ్బారావు, ములకారాపు రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేసి ప్రమీల, నాయకుల, యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



తుమ్మల నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే

విలేకరుల సమావేశంలో

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణలి-ఖమ్మం

రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. సోమవారం నగరంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఖమ్మంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు ఆశీర్వదించారని చెప్పారు. జనవరిలో నూతన కల్టెక్టరేట్ వద్ద జరిగిన సభకు భూమి ఈనినట్లుగా జనం వచ్చారని తెలిపారు. ఆదివారం కూడా ప్రజలంతా గంటలో బారికేడ్లను నెట్టుకుని వచ్చారని, సీఎం కెసిఆర్ మాట్లాడినంత సేపు ప్రజలు అందరి నుండి అనూహ్యామైన స్పందన వచ్చిందని తెలిపారు. ఖమ్మం ప్రజలంతా ఉద్యమ సమయంలో సీఎం కెసీఆర్‌కి ఏమీ కాకూడదని కోరుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో సైతం ఖమ్మం ప్రజలంతా సీఎం కెసిఆర్ వెంటే ఉంటారని తెలిపారు. ఆయన కొద్దిసేపు మాత్రమే మాట్లాడినా ప్రజలకు అవసరమైన విషయాలు మాట్లాడారని తెలిపారు.

నా మీద చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటైనా నిరూపిస్తే.. నా ఆస్థి మొత్తం ఖమ్మం ప్రజలకు రాసిస్తా.. నిరూపించే దమ్ము మీకు ఉందా అని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ లోకసభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మా నాయకుడు సీఎం కెసిఆర్ సభ నిర్వహిస్తే రెండు సభలు విజయవంతం అయ్యాయిని చెప్పారు. కేసిఆర్ వెళ్లిన ప్రతి సభలో ప్రజల నుండి స్పందన బ్రహ్మాండంగా వస్తుందన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పోటీ చేస్తున్న మా అభ్యర్థులందరిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గాల ఎన్నికల సమన్వయ కర్త ఆర్జేసి కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జహీర్ అలీ, ఖమర్, తాజ్ ఉద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మరిచిన పాలకులను ఓడిద్దాం : సీపీఐ

నవతెలంగాణ-వైరాటౌన్

నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలను మరిచిన పాలకులను ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశ రాజకీయాలు, స్థానిక పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో ఒప్పందంతో ప్రస్తుత ఎన్నికల్లో బరిలో దిగనుందని తెలిపారు. సోమవారం వైరా నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఒక భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ ఏకపక్ష విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని, విద్య, ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని తెలిపారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా ఆ అభ్యర్థికి మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. సమావేశంలో వైరా నియోజక వర్గ కార్యదర్శి యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకృష్ణ, జాగర్లముడి రంజిత్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలో బెల్టు షాపులతో మద్యం అమ్మటానికి ముగ్గురు వ్యక్తులు మద్యంను సోమవారం తీసుకెళ్తుండగా ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ ఇంచార్జీ కర్లపూడి నవీన్ బాబు ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకుంది. దీనికి సంబంధించి ఫ్లయింగ్ స్కాడ్ ఇంచార్జీ కర్లపూడి నవీన్ బాబు వివరాలు వెల్లడిం చారు. కారేపల్లి మండలం పేరుపల్లికి చెందిన మోటుపల్లి నాగమణి, సీతారాం పురానికి చెందిన సుడిగాలి విష్ణుమూర్తి, ఏన్కూర్ మండలం రాయమాధారానికి చెందిన ఇమ్మడి కృష్ణలు లిక్కర్‌బాటిల్స్ 60 లీటర్లు పట్టుకున్నట్లు, వీటి విలువ సూమారు రూ.66 వేలు ఉంటుందని తెలిపారు. మద్యం తరలిస్తున్న ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో హెడ్‌కానిస్టేబులు బీ.బాలాజీ, కానిస్టేబుళ్లు జే.సర్ధార్‌సింగ్, ఎల్.రమేష్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తుపల్లి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సత్తుపల్లి

ఆదివారం ఖమ్మంలో జరిగిన కరాటే పోటీల్లో సత్తుపల్లి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కట్టా ఈవెంట్‌లో పలువురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్‌ను సాధించినట్లు కరాటే మాస్టర్ వి.పిచ్చయ్య తెలిపారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విదార్థుల్లో నిత్య, మాన్విత్, ప్రణిత, విశిష్ట, ఉదయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శైలజ సాధించారు. కుమెటే విభాగంలో ఎన్.శైలజ గోల్డ్ మెడల్ సాధించి గ్రాండ్ ఛాంపియన్ కప్‌ను కైవశం చేసుకుంది. ఇదే ఈవెంట్‌లో ప్రవీణ్‌కుమార్ సిల్వర్ మెడల్ సాధించాడు. కట్టా ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థుల్లో డి.అభిష్ట, సిదిష్ట ఉన్నారని మాస్టర్ పిచ్చయ్య తెలిపారు.



జాతీయస్థాయి పరీక్షలో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) ఒలంపియాడ్ పోటీ పరీక్షలో స్థానిక మమత అసుపత్రి రోడ్ నందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన 374 మంది విద్యార్థులు ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తదుపరి పరీక్షకు అర్హత పొందారు.పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మ్యాథ్స్ విభాగం(మ్యాట్) నుండి 140, ఫిజిక్స్ (ప్యాట్) నుండి 113, కెమిస్ట్రీ (చాట్) నుండి 121 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ..తమ విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండే విధంగా శిక్షణ అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలో అర్హత సాధించడం హర్షణీయమన్నారు. ఇందుకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజియం చేతన్ మాథుర్, ఆర్‌బి. జయప్రకాశ్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ ఎన్. శర్మ, రాజ్ కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఐపిఎల్ ఇన్చార్జ్ రాజశేఖరరెడ్డి, డీన్స్ కెవిఆర్, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.